## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:19 | బుధవారం ఆగస్ట్ 13 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం

**72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**

**కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు**

**ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు**

**అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష**



తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. 2లో▸

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

**స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు**



న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. 2లో

## బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల



కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. 2లో▸

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి



**లంచం తీసుకుంటుండగా పట్టివేత**

తెలంగాణ వ్యాప్తంగా అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ గుబులు పుట్టిస్తోంది. లంచం తీసుకుంటున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఫిర్యాదులు వచ్చిన వెంటనే రంగంలోకి దిగి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటోంది. అయినా ప్రభుత్వ అధికారుల తీరు మారడం లేదు. లంచాల కోసం టేబుల్ కింద చేయిపెడుతున్నారు. 2లో

## రికార్డు టైమ్ లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయండి

- బెస్ట్ లివబుల్ సిటీగా అమరావతి
- రియల్ టైమ్ లో రాజధాని పనుల పర్యవేక్షణ
- ప్లాట్ల బదిలీలపై రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి
- రాజధాని నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- గత ప్రభుత్వంలో నిర్మాణాలకు తెచ్చిన ఇసుకను కూడా ఎత్తుకెళ్లారని కాంట్రాక్టర్ల ఫిర్యాదు

రికార్డు టైమ్ లో రాజధాని అమరావతి నిర్మాణ పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత గడువు కంటే ఆరు నెలల ముందే పనుల్ని పూర్తి చేసి నగర నిర్మాణం పూర్తవ్వాలని సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాజధాని నిర్మాణ పనుల పురోగతి సహా, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు తదితర అంశాలపై ముఖ్యమంత్రి సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులతో పాటు రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ప్రపంచంలో అత్యుత్తమ నివాస నగరంగా అమరావతి నిర్మాణం జరగాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో ఎల్పీఎస్ లే అవుట్లలో అభివృద్ధి పనుల పురోగతి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, ఉద్యోగులు, న్యాయమూర్తుల నివాస భవనాలు, రహదారులు, డక్ట్ లు లాంటి ట్రంక్ ఇన్ఫ్రా, వరద నియంత్రణ పనులు జరుగుతున్న తీరుపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. రాజధానిలో ప్రస్తుతం ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామని 74 పనులు ప్రారంభమయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. కాంట్రాక్టు సంస్థలు ఆయా పనుల్ని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని తేల్చి చెప్పారు. రాజధానిలో చేపడుతున్న నిర్మాణ పనుల ప్రగతి ప్రజలకు కనిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ నెలా అమరావతి పనుల పురోగతిపై సమీక్ష చేస్తానని సీఎం అన్నారు. సమయం ప్రకారం పనులు పూర్తి కాకపోతే ఎందుకు కాలేదన్న అంశంపై సదరు కాంట్రాక్టు సంస్థతో పాటు అధికారులు కూడా బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. దీంతో పాటు రియల్ టైమ్ లో పనుల పురోగతిని కూడా పర్యవేక్షిస్తామని సీఎం స్పష్టం చేశారు.



## భారీ వర్ష సూచన.. వచ్చే మూడు రోజులు ప్రజలు బయటకు రావొద్దు: హైడ్రా




2లో

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు సిట్‌కు బదిలీ

### నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్

హైదరాబాద్: సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసును సిట్‌కు బదిలీ చేసినట్లు నార్త్ జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆమె మీడియాకు వెల్లడించారు. జులైలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. "ఈ కేసులో మొదట 8 మందిని.. తర్వాత 16 మందిని అరెస్టు చేశాం. అరెస్టయిన వారిలో వైద్యులు, ఏజెంట్లు ఉన్నారు. రెండో కేసులో చనిపోయిన బేబీని చూపించి బాధితుల నుంచి రూ.10లక్షలు నుంచి రూ.20లక్షలు వసూలు చేశారు. డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాను నిలిపివేశాం. 2లో▸






నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతోంది. ఎగువ నుంచి లక్షా 86 వేల 384 క్యూసెక్కులు వరద వస్తుండటంతో 18 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు లక్షా 86 వేల 384 క్యూసెక్కుల నీటిని వదులుతోన్నారు. పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 589.40 అడుగులుగా ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు..ప్రస్తుతం 310.5510 టీఎంసీలుగా ఉంది. జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. సాగర్ గేట్లు ఎత్తటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను జాగ్రత్తగా ఉండాలని అధికారులు అప్రమత్తం చేశారు. ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతంలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం



మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

# రికార్డు టైమ్ లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయండి

మొదటిపేజీ తరువాయి
ఆటో పైలట్ మోడ్ లో పనులు జరగాలని సూచించారు.



**రైతులకు ఇబ్బంది లేని రీతిలో ప్లాట్ల బదిలీ**

రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రాజధాని రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో రైతుల విజ్ఞప్తులను పరిశీలించి మాస్టర్ ప్లాన్ కూడా ప్రభావితం కాకుండా ఆయా సమస్యల్ని పరిష్కరించాలని సీఎం స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వారం రోజుల్లోగా ఈ అంశాన్ని కొలిక్కి తెస్తామని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజధాని పనులు జరగక పోవటంతో నిర్మాణానికి తెచ్చిన ఇనుము, సామాగ్రి తుప్పు పట్టి పోయిందని కాంట్రాక్టర్లు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నిర్మాణం కోసం సేకరించిన ఇసుక నిల్వల్ని కూడా గత పాలకులు ఎత్తుకెళ్లారని తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఇసుకను భర్తీ చేయాల్సిందిగా మైనింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**భూములిచ్చిన సంస్థలకు వేగంగా అనుమతులు**

రాజధాని అమరావతిలో కార్యాలయాల నిర్మాణాలు చేపట్టనున్న వివిధ సంస్థలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. బిట్స్ పిలానీ, ఎక్స్ ఎల్ఆర్ఐ తదితర సంస్థలకు త్వరితగతిన భూమిని కేటాయించాలని సూచించారు. అలాగే ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో భూములిచ్చిన 72 సంస్థలు ఏమేరకు నిర్మాణాలు చేపడుతున్నాయో నిరంతరం పర్యవేక్షించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సంస్థలకు స్థలం ఇచ్చేస్తేనే పని పూర్తి కాదని వీటికి అనుసంధానంగా పెట్టుబడులు, వెంచర్లు కూడా రావాలన్నారు. ఒక్కో ఇటుకా పేరిస్తేనే రాజధాని నిర్మాణం పూర్తి అవుతుందని సీఎం అన్నారు. రాజధాని నగరంలో పెట్టుబడులతో పాటు నగరాభివృద్ధి కూడా జరిగేలా కార్యాచరణ చేపట్టాలని సీఎం సూచించారు. పెద్ద ప్రాజెక్టులను సీబీఎన్ మాత్రమే సమర్ధంగా చేయగలుగుతారని ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి గడ్కరీ కూడా చెప్పారని.. ఈ క్రెడిబిలిటికి నష్టం కలగకుండా చూడాలన్నారు. అమరావతిలో స్పోర్ట్ సిటీ, పర్యాటక ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్, బయోటెక్నాలజీ, విద్యాసంస్థలు, ఆస్పత్రులు ఇలా వివిధ రంగాల్లో పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.

**ఎకానమీ, ఎంప్లాయిబిలిటీ, లివబులిటీ లక్ష్యం**

కేవలం భవనాల అభివృద్ధితో మాత్రమే రాజధాని నగరం పూర్తి కాదని ఆర్థిక కార్యకలాపాలు కూడా పెద్ద ఎత్తున రావాల్సి ఉందని తెలిపారు. నిర్మాణాలను పూర్తి చేసి రాజధాని నగరంగా విజిబిలిటీ వస్తే పెట్టుబడిదారులు వచ్చి ఆర్థికంగా పరిపుష్టం అవుతుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగటంతో పాటు నివాస యోగ్యమైన నగరంగా అమరావతి మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నాలెడ్జి ఎకానమీ, స్టార్టప్స్ లాంటి ఎకో సిస్టం కూడా రాజధాని నగరంలో కల్పించాలని సూచించారు. దేశంలోని అత్యుత్తమ పది రియల్ ఎస్టేట్ కంపెనీలను కూడా ఆహ్వానించి ఇక్కడ ప్రాజెక్టులు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని సీఎం పేర్కొన్నారు. రాజధాని నగరాన్ని గ్రీన్ ఎనర్జీ కారిడార్ గా మార్చేందుకు ఈవీ వాహనాలను ప్రోత్సహించాలన్నారు. సీడ్ కేపిటల్,క్యాపిటల్ సిటీ, కేపిటల్ ఏరియా ప్రాంతాల్లో గాలి నాణ్యత ఎలా ఉందో కూడా నమోదు చేసి వివరాలు ప్రదర్శించాలని అధికారులకు సూచించారు.

## సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసు సిట్‌కు బదిలీ

మొదటిపేజీ తరువాయి
గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరుపై ఉన్న లైసెన్స్ నంబర్, లెటర్ హెడ్స్‌తో అక్రమాలు చేశారు. ఆమె ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేశాం. సికింద్రాబాద్‌లో సృష్టి సెంటర్‌ను ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. ఈ సెంటర్‌కు అనుమతులు రద్దయి చాలా కాలమైంది. ధనశ్రీ సంతోషి ప్రధాన ఏజెంట్ కాగా.. మరికొందరిని సబ్ ఏజెంట్లుగా నియమించుకొని నెట్‌వర్క్‌ను విస్తరించారు. విశాఖ నుంచి పిల్లల వైద్యురాలు విద్యుల్లత, వైద్యులు రవి, ఉష పనిచేశారు. ఈ కేసులో సరోగేట్‌గా, అండదానం ఇచ్చే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారు. ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మా వర్కర్స్ కూడా ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారు. 9 నెలల పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసీ కోసం వచ్చిన తల్లిదండ్రులకు అప్పగించారు. మగ బిడ్డకు రూ.4.5 లక్షలు, ఆడబిడ్డకు రూ. 3లక్షల ధర నిర్ణయించారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనుమతులు ఉన్న వాటినే సంప్రదించాలి"అని డీసీపీ రష్మీ పెరుమాళ్ సూచించారు.

## గోషామహల్ స్టేడియానికి ఉస్మానియా ఆస్పత్రి తరలింపు.. ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.
అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## కశ్మీర్‌లో బలగాలకు సవాల్..! ఎవరీ 'బెడ్‌రూం జిహాదీలు'

ఇంటర్నెట్ డెస్క్: జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదులతో ఏళ్ల తరబడి ప్రత్యక్ష పోరాడిన భద్రతాదళాలు ప్రస్తుతం రహస్య శత్రువును ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఇంట్లోనే కూర్చుని సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు సమాచార వ్యాప్తికి పాల్పడుతోన్న, వర్గ విభేదాలను రెచ్చగొడుతున్న 'బెడ్‌రూం జిహాదీ'ల రూపంలో వారికి కొత్త సవాల్ ఎదురవుతోంది. సాంప్రదాయ ఉగ్రవాదులకు భిన్నంగా ఉండే ఈ దుర్మార్గులు జమ్మూకశ్మీర్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనికోసం సోషల్ మీడియాలో అనేక నకిలీ ఖాతాలు తెరిచినట్లు గుర్తించినట్లు వెల్లడించారు.కశ్మీర్ లోయలో మత కలహాలు, అశాంతి సృష్టించాలనే లక్ష్యంతో దుష్ప్రచారం, రెచ్చగొట్టే కంటెంట్ వ్యాప్తికి పాల్పడుతున్న సోషల్ మీడియా ఖాతాల నెట్‌వర్క్‌ను అధికారులు తమ దర్యాప్తులో గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర సంస్థలు, వాటి సానుభూతిపరులు దీన్ని నియంత్రిస్తున్నట్లు భావిస్తున్నారు. అనేక వారాలుగా కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా వేలాది సోషల్ మీడియా పోస్టులు, వ్యాఖ్యలు, ప్రైవేటు సందేశాలను అధికారులు విశ్లేషించారు. ఈ క్రమంలోనే ఈ సంఘ విద్రోహక కార్యకలాపాలకు పాక్‌లో ఉన్న హ్యాండ్లర్లకు ప్రత్యక్ష సంబంధం ఉందనేందుకు ఆధారాలు లభ్యమయ్యాయి."కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్‌ల సాయంతో ఈ జిహాదీలు ఎక్కడి నుంచైనా యుద్ధం చేస్తున్నారు. వదంతులు వ్యాప్తి చేస్తున్నారు. యువతను ప్రభావితం చేస్తున్నారు" అని ఓ అధికారి వెల్లడించారు. ఓ సోషల్ మీడియా పోస్టు ద్వారా ఇటీవల స్థానికంగా ఇలాగే ఇరువర్గాల మధ్య చిచ్చుపెట్టారని, కానీ.. శ్రీనగర్ పోలీసులు సకాలంలో స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు. మరో కేసులో.. ఓ వర్గానికి చెందినవారి వ్యక్తిగత వివరాలు సామాజిక మాధ్యమాల్లో లీకయ్యాయని తెలిపారు. ఈ వ్యవహారంలో ఓ యువకుడిని అరెస్టు చేసి విచారించగా.. పొరుగుదేశం నుంచి తనకు ఈమేరకు ఆదేశాలు వచ్చాయని చెప్పాడన్నారు.

ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు

వాస్తవానికి, 2017లోనే ఈ పెడ ధోరణి మొదలైంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం స్థానికంగా ఇంటర్నెట్‌పై ఆంక్షల వంటి చర్యలతో దీనికి అడ్డుకట్ట పడింది. అయితే.. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఈ 'బెడ్‌రూం జిహాదీ'లు మరోసారి జడలు విప్పినట్లు అధికారులు తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరచడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వారి లక్ష్యాలు కావొచ్చని చెప్పారు. ముప్పు ఎప్పటికప్పుడు

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

మొదటిపేజీ తరువాయి
ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు- చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## ఎసిబికి చిక్కిన మహిళా ఉద్యోగి

మొదటిపేజీ తరువాయి
తాజాగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు ఓ మహిళా ఉద్యోగి లంచం తీసుకుంటూ దొరికింది. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం .. రెవెన్యూ సెక్షన్లలో పనిచేస్తున్న సుజాత అనే మహిళా ఉద్యోగిని రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు . నవాబుపేట మండల పరిధిలోని రెండు ఎకరాల అసైన్డ్ భూమి విషయంలో తహశీల్దార్ కార్యాలయానికి ప్రొసిడింగ్ కాపీ పంపించడానికి మహిళా ఉద్యోగి సుజాత 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసింది . కలెక్టర్ సంతకం కోసం టేబుల్ మీద ఫైల్ పెట్టడానికి 5 వేల రూపాయలు ముందుగానే ఫోన్ పే ద్వారా తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏసీబీకి ప్రభుత్వం ఫ్రీహ్యాండ్ ఇచ్చింది. అవినీతి అధికారులు ఏ శాఖలో ఉన్నా.. ఏ హోదాలో ఉన్నా.. ఉపేక్షించొద్దని తేల్చిచెప్పింది. ఫిర్యాదులు రాగానే వెంటనే రంగంలోకి దిగాలని ఆదేశించింది. దీంతో లంచాల విషయం తెలిస్తే తమకు సమాచారం అందించాలంటూ టోల్ ఫ్రీ నంబర్ కు, వాట్సాప్ నంబర్ ను జనంలోకి విస్తృతంగా ఏసీబీ అధికారులు తీసుకెళ్తున్నారు.

## భారీ వర్ష సూచన.. వచ్చే మూడు రోజులు ప్రజలు బయటకు రావొద్దు: హైడ్రా

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: భాగ్యనగరంలో రేపటి నుంచి మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైడ్రా వెల్లడించింది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. మేడ్చల్ జిల్లాతోపాటు సైబరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 10 నుంచి 15 సెం.మీ వర్షపాతం పడుతుందని, కొన్ని ప్రాంతాల్లో 20సెం.మీ వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. వచ్చే మూడు రోజులు ప్రజలెవరూ బయటకు రావొద్దని హైడ్రా విజ్ఞప్తి చేసింది. ముంపు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
వచ్చే రెండు రోజులు పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వానికి సూచించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్ చేసేందుకు ప్రాధాన్యమివ్వాలని కమిషనర్ సూచించారు.

# బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

మొదటిపేజీ తరువాయి
ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు- ఆయన తెలిపారు.
రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే
బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## ఏపీలో జలపాతం వద్ద చిక్కుకున్న 36 మంది పర్యాటకులు.. కాపాడిన రెస్క్యూ టీమ్



దేవరాపల్లి: అనకాపల్లి జిల్లాలోని సరియా జలపాతాన్ని చూసేందుకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న 36 మంది పర్యాటకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. విశాఖకు చెందిన 36 మంది పర్యాటకులు సరియా జలపాతాన్ని చూసేందుకు మంగళవారం ఉదయం వెళ్లారు. అక్కడికి వెళ్లిన తర్వాత భారీ వర్షం రావడంతో సరియా నది అవతల చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా.. వెంటనే రెవెన్యూ అధికారులు, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎస్పీ తుహిన్ సిన్హా దేవరాపల్లి ఎస్ఐ సత్యనారాయణతో పాటు అగ్నిమాపక సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపించారు. నది అవతల ఒడ్డున చిక్కుకున్న పర్యాటకులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. దేవరాపల్లి వద్ద అనకాపల్లి డీఎస్పీ శ్రావణి, కె.కోటపాడు సీఐ పైడపునాయుడు పర్యాటకులకు పునరావాసం ఏర్పాటు చేశారు.

## గోషామహల్ స్టేడియానికి ఉస్మానియా ఆస్పత్రి తరలింపు.. ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



హైదరాబాద్: ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. గోషామహల్ స్టేడియంలో కొత్త భవనం నిర్మించి ఉస్మానియా ఆస్పత్రిని అక్కడికి తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాము అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. స్టేడియానికి చెందిన స్థలాన్ని ఆస్పత్రి కోసం బదలాయిస్తూ తీసుకున్న నిర్ణయం ఏకపక్షమని, పట్టణ ప్రాంతాల అభివృద్ధి చట్టాలకు విరుద్ధమని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ స్టేడియంలో పాఠశాల ఉందని, విద్యార్థులకు చెందిన ఆటస్థలంలో ఆస్పత్రి నిర్మాణం సరికాదన్నారు. ప్రస్తుతం మైదానం కూల్చివేత పనులు జరుగుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.
అక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఇతర పాఠశాలల్లో సర్దుబాటు చేసినట్లు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. పేదలకు వైద్య సదుపాయం అందించడానికే ఆస్పత్రి నిర్మాణం జరుగుతోందన్నారు. ఎంత స్థలంలో నిర్మాణం చేపడుతున్నారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ఎంత స్థలంలో కడుతున్నాం.. ఎంత ఖాళీ స్థలం ఉంటుంది తదితర పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయడానికి గడువు కావాలని ఏజీ కోరారు. దీనికి అనుమతిస్తూ విచారణను సెప్టెంబర్ 26కు వాయిదా వేసింది. ఆలోగా ఆస్పత్రి తరలింపునకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# హార్ ఘర్ తిరంగా" శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 12**

తేదీ 12-5-25 మంగళవారం ఉ. 9 గం.లకు "హార్ ఘర్ తిరంగా" శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ జాతీయ పతాకం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించినారు. కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా గారు మాట్లాడుతూ హర్ గర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని మిషన్ స్వచ్ఛభారత్ వారి ఆదేశానుసారం హర్ ఘర్ తిరంగా – హర్ ఘర్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా నేడు మల్కాజిగిరి బాయ్స్ హై స్కూల్ మరియు గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నుండి మల్కాజిగిరి చౌరస్తా మరియు జడ్పీహెచ్ పాఠశాల వరకు ర్యాలీ సుమారు 500 మంది విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించుట జరిగినది. ర్యాలీలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించుటకై నిర్వహించడం జరిగినదని తెలిపినారు మల్కాజిగిరిలో సంపూర్ణ పారిశుధ్య నిర్వహణకై అనేక చర్యలు చేపడుతున్నామని ఉదయం 6:30 గంటలకు 141 గౌతంనగర్ డివిజన్ సంబంధించిన స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లు మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మల్లికార్జున నగర్ వారితో కలిసి డివిజన్లోని చెత్త సేకరణ పై అనేక విషయాలు చర్చించుట మరియు లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు పోవాలని ప్రతి ఇంటి నుండి తప్పని సరిగా చెత్త సేకరణ జరగాలని అధిక డబ్బులు అడగరాదని ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే వారితో మాట్లాడి అదనంగా డబ్బులు అడగాలని స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్లకు తెలిపినారు స్వచ్ ఆటో టిప్పర్ డైవర్ తన పరిధిలో జీవిపీలు




బహిరంగంలో చెత్త ప్రాంతాలు ఉన్నట్లయితే వాళ్ల పనితీరు బాగా లేనట్టు అని అందుకు స్వచ్ఛ టిప్పర్ తన పరిధిలో ఎక్కడ కూడా జీవిపి లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపినారు, మరియు మిషన్స్ స్వచ్ఛభారత్ లో భాగంగా ర్యాలీ ని ఉద్దేశించి విద్యార్థినీ విద్యార్థులకు స్వచ్ఛతపై తమ కుటుంబ సభ్యులచే స్వచ్ఛత పాటించాలని ప్రతిరోజు ఇంట్లో చర్చ జరగాలని అందుకు విద్యార్థిని విద్యార్థులు సహకారం ఎంతో అవసరమని కుటుంబ పెద్దలకు తెలపాలని దోమల ఉత్పత్తి జరగకుండా ఫ్రైడే – డ్రై డే ను పాటిస్తూ దోమల నివారణ కూడా అరికట్టాలని మన పరిసరాల పరిశుభ్రత దోమల నిర్మూలన జరిగితేనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటారని తెలిపినారు. కార్యక్రమంలో డాక్టర్ కె మంజుల సర్కిల్ ఉపవైద్యాధికారినిమాట్లాడుతూ మల్కాజిగిరి నివాసులు ప్రతి కుటుంబం స్వచ్ఛ ఆటో పేపర్ కు మాత్రమే చెత్తను అందించాలని బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయరాదని విజ్ఞప్తి చేసినారు అదేవిధంగా స్వచ్ఛ ఆటో టిప్పర్ డ్రైవర్ కు చెత్తని ఇవ్వని ఇండ్లను గుర్తించి ఎరుపు రంగుతో మార్క్ చేయుచున్నట్లు అందుకు ప్రజలు సహకరించాలని కోరినారు, కొన్ని ప్రాంతాలలో ఎరుపు రంగు మార్క్ వేయనేయడం లేదని అందుకు కేవలం చెత్తని ఇవ్వని వారిని గుర్తించుటకు మాత్రమే రంగు వేయుచున్నట్లు తెలిపినారు. కార్యక్రమంలో శ్రీమతి యశస్విని రెడ్డి మిషన్ స్వచ్ఛభారత్ వారు మాట్లాడుతూ మల్కాజిగిరిలో హర్ ఘర్ తిరంగా ది హార్ ఘర్ స్వచ్ఛత ర్యాలీ సుమారు 500 మంది విద్యార్థిని విద్యార్థులతో కలిసి నిర్వహించుట చాలా గొప్పగా జరిగిందని అందుకు సర్కిల్ పారిశుధ్య విభాగం వారిని అభినందించుచున్నట్లు మరియు క్రమశిక్షణతో విద్యార్థిని విద్యార్థులు ర్యాలీలో పాల్గొనడం ఆనందంగా ఉందని విద్యార్థుల ద్వారా ర్యాలీ ద్వారా ప్రజలకు వారి వారి కుటుంబ సభ్యులకు స్వచ్ఛతపై చర్చ జరపాలని విద్యార్థినీ విద్యార్థులను కోరినారు.కార్యక్రమంలో పేకో మాత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ వారు శ్రీమతి జ్యోతి మరియు మేధా వారు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించినారు. కార్యక్రమంలో శ్రీమతి జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్, డాక్టర్ కే మంజుల ఉప వైద్యాధికారిని శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్, మిషన్ స్వచ్ఛభారత్ శ్రీమతి యశస్విని రెడ్డి సంపత్ రెడ్డి వారి బృందం మరియు ఫేకో మాత్ మేధా, జ్యోతి మరియు వనజ ఎండమాలజిస్ట్, నర్సింగరావు జవాన్ ఎల్లయ్య రాములు శేఖరయ్య గిరి అలినవాజ్ లక్ష్మీబాయి అంజయ్య ఎస్ఎఫ్ఏ మరియు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు అని జకియా సుల్తానా డిప్యూటీ కమిషనర్ తెలిపారు

# కరీంనగర్‌లో ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, ఆగస్టు 12**




నగరంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం భారీ స్థాయిలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో చలానాలు పెండింగ్‌లో ఉన్న వందకు పైగా ద్విచక్ర వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జరిమానాలు వసూలు చేసి యజమానులకు వాహనాలను తిరిగి అందజేశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహనదారులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ద్విచక్ర వాహనంపై స్పష్టమైన నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని, నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ వంటి అక్రమ చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతాయని, ట్రాఫిక్ క్రమశిక్షణ కోసం ఎలాంటి రాజీ ఉండబోదని ట్రాఫిక్ పోలీసుల విభాగం స్పష్టం చేసింది.

# రాచలపల్లి గ్రామంలో జనసురక్షా సామాజిక భద్రతా పథకాలు మరియు రీ-కెవైసీ శిబిరం

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు**



మధారం, ఆగస్టు మధారం బ్రాంచ్ ఆధ్వర్యంలో రాచలపల్లి గ్రామంలో గ్రామస్థాయి సభలో జనసురక్షా సామాజిక భద్రతా పథకాలు మరియు రీ-కెవైసీ శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యూనిట్ బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ అమిత్ శ్రీవాస్తవ్ గారు, జోనల్ మేనేజర్ శ్రీ ఎన్. శ్రీకాంత్ గారు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ శక్తి సింగ్ గారు, మధారం బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఆర్. హరిశ్చంద్ర ప్రసాద్ గారు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (%పీణబా%) శ్రీ కృష్ణయ్య గారు, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ఇందిరా గారు పాల్గొన్నారు. గ్రామస్తులు శ్రద్ధగా, చురుకుగా ఈ శిబిరంలో పాల్గొని, వివిధ సామాజిక భద్రతా పథకాల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ మరియు బ్రాంచ్ మేనేజర్ గారు సమావేశంలో పాల్గొన్న ప్రజలకు ప్రధానమంత్రి జనసురక్షా బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ప్రాముఖ్యతను వివరించారు. గ్రామస్థులు ఈ పథకాల ద్వారా తక్కువ ప్రీమియంతో ఎక్కువ భద్రత లభిస్తుందని గుర్తించారు.

# మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల జనసముద్రం ఆగస్టు 12**

మొబైల్ ఫోన్ పోయినచోరికి గురైనా సి ఇ ఐ ర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలీ అని స్ పి అశోక్ తెలిపారు జగిత్యాల్ జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 27 లక్షల విలువగల 144 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఇ ఐ ర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 144 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం




ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1268 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారుల ను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన



కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ CEIR వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా IMEI నంబర్ వివరాలను తెలపాలి.

# ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి అందరికి ఆహ్వానం

- **ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి,ప్రస్తుత టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (ఆగస్టు 13)**



పెద్దేముల్ మండల కేంద్రం లోని పెద్దేముల్ అనుబంధ గ్రామమైన పెద్దేముల్ తాండలో నూతనంగా ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మించారు.అందులో భాగంగా స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను ఈ నేల 14,15 వ తేదిలల్లో నిర్వహిస్తున్నట్లు పెద్దేముల్ మండల్ మాజీ జెడ్పిటిసి, ప్రస్తుత టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ తేలిపారు. 14 వ తేదీ గురువారం నాడు ఆంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్టాపన మరియు నవగ్రహ ప్రతిష్టాపన 15 వ తేది శుక్రవారం నాడు ద్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల రోజుల్లో రోజు మధ్యాహ్నం 1 గంటల నుండి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేసారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించి భగవత్ కృపకు పాత్రులు కాగలరని కొరారు.

# రైతు భీమాకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

- **రైతు భీమా ధరఖాస్తుకు నేడు చివరి రోజు**
- **పెద్దేముల్ మండల్ ఎవో పవన్ ప్రీతం**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (ఆగస్టు 13)**



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమా పథకానికి రైతుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పెద్దేముల్ మండల ఏవో పవన్ ప్రీతం ఒక ప్రకటనలో తేలిపారు.ఇప్పటికే భూములు కలిగి ఉండి భీమాకు దరఖాస్తు చేసుకోలేని వారితో పాటు కొత్తగా భూములు కొనుగోలు చేసిన రైతుల నుండి ధరఖాస్తులు కోరడం జరుగుతోందన్నారు. 2025 జూన్ 5 వరకు భూ భారతిలో భూములు కలిగిన రైతులు,14.08.1966 నుండి 14.08.2007 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని తేలిపారు.రైతు భీమా పథకానికి నేడు 13 వ తేదీ (బుధవారం) చివరి రోజని తేలిపారు.రైతు భీమా దరఖాస్తు కోసం రైతు భీమా అప్లికేషన్ ఫారం,రైతు ఆధార్ కార్డు జిరాక్స్,రైతు పట్టా పాస్ బుక్ జిరాక్స్,నామిని ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను జతపరిచి స్వయంగా పట్టదారుడే వచ్చి తగిన క్లస్టర్ ఏఈవోకి దరఖాస్తును సమర్పించవలసిందిగా తెలిపారు.

# ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో మృతి చెందిన సదానందం మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లో ఇవాళ మరోప్రమాదం చోటు చేసుకొని సదానందం, అనే కార్మికుడు మృతి చెందడంతో జరిగింది. ఈ ప్రమాదం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సదానందం మృతదేహాన్ని చూసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరగడం బాధాకరమని, ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంపెనీలో మిషినరిని పర్యవేక్షించి కొత్త టెక్నాలజీ మిషినరీ ఇంప్లిమెంట్ చేయాలని తెలిపారు.. మృతి చెందిన కుటుంబానికి కంపెనీ యజమాన్యం ఆదుకోవాలని అన్నారు, ఈ ప్రమాదం పట్ల ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన

- **మధిర ప్రభుత్వ దవాఖాన లో పడకేసిన వైద్యం**
- **ఉదయం ఆసుపత్రి కి వచ్చి సంతకాలు పెట్టి వెళుతున్న ప్రభుత్వ వైద్యులు**
- **ప్రవేట్ క్లినిక్ లతో లాభపడుతున్న డాక్టర్లు**




**జనసముద్రం న్యూస్ మధిర:**

మధిర లోఉన్న సామజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు సొంతగా ప్రవేట్ క్లినిక్ లు ఓపెన్ చేసుకొని అధిక సంపాదనే లక్ష్యంగా పనిచేస్తూ పేదల ఆరోగ్యం పట్ల ద్రుష్టి పెట్టని డాక్టర్లు, సామాన్యులు, పేదవాళ్ళు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక, ప్రభుత్వ దవాఖాన లో డాక్టర్ల కోసం పడిగాపులు కాస్తున్నారు,వర్షాకాలం ప్రారంభంలో వచ్చే సీజనల్ వ్యాధులు,జ్వరాలు, విజృంభిస్తున్న సమయంలో వైద్యులు పూర్తిస్థాయిలో,అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం చేయాలని కోరుతున్నాం.

# మధిర శ్రీమతి రేణుక చౌదరి గారి క్యాంప్ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- **మాజీ కేంద్ర మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి గారి ముఖ్య అనుచరుడు జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో 87,500/- రూపాయల 2 చెక్కులు పంపిణీ**
- **మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారి సహకారంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారు సిఫారసు తో చెక్కుల మంజూరు**

**జనసముద్రం న్యూస్ మధిర:**

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి



ఆనందరావు%డ% మిత్ర బృందం. ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని జవ్వాజి ఆనందరావు అన్నారు. రేణుక చౌదరి గారి క్యాంప్ కార్యాలయంలో రూ. 87,500 విలువైన 2 చెక్కులను లబ్ధిదారులకు 1) కోమటి శ్రీనివాసరావు-రూ 60,000/- 2) పార్శపు రాణి -రూ 27,500/-

# ప్రతిపక్ష ఎంపీల అరెస్ట్ అవమానియం ఆప్రజాస్వామికం

- నిరసన ర్యాలీ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కాంగ్రెస్ సేవ దళ్

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ ఆధ్వర్యంలో నిన్న ఢిల్లీ పార్లమెంట్ లో లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ప్రియాంక గాంధీ మరియు ఇండియా కూటమి ప్రతిపక్ష ఎంపీలను మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని అరెస్టుకు ఆప్రజాస్వామికంగా అరెస్టుకు నిరసనగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా నిరసన ర్యాలీ చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ చేరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోట్నక్ ప్రమోద్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత్ జోడో నప్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న



రాహుల్ గాంధీ గారు ఓట్ల చోరీపై పోరాటం చేస్తున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు పర్యాయలుగా దొంగ ఓట్లతో అ ప్రజాస్వామ్య రీతిలో గద్దెనెక్కి సింగిల్ బెడ్ రూమ్ ఇంట్లో 80 ఓట్లు ఓటర్ లిస్ట్ నమోదు చేసి దొంగ ఓట్లను సృష్టించుకుని గద్దెనెక్కిన నరేంద్ర మోడీ అరాచకాలను శ్రీ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రజలకు ఓట్ల చోరీ గురించి వివరించడం జరిగింది ఎలక్షన్ కమిషన్ ఈసీ కార్యాలయానికి వెళ్తున్న ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలను ఈసీని కలవనీయకుండా వినతి పత్రం సమర్పించకుండా మా నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరికాదు దీనికి బిజెపి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు ఓట్ల లిస్ట్ కు సంబంధించి అవకతవకలపై ఆటం బాంబులాగా వాస్తవాలు మాట్లాడితే జీర్ణించుకోలేని బిజెపి దానిపై నిరసనలు తెలిపే అవకాశాలను కూడా కాలరాస్తూ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ మల్లికార్జున ఖర్గే విపక్ష ఎంపీలను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం శ్రీ రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న ఓటు జోరు పై ఈసీ న్యాయ విచారణ జరపాలి ప్రజాస్వామ్యాన్ని విఘాతం కలిగించే చర్యలు వల్ల గొప్పగా మేమేదో విజయం సాధించాలని రాక్షసి ఆనందం పొందడం సరికాదని నరేంద్ర మోడీ అమిత్ షా బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని అన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి హతర్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి మజార్ కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్ ఎండి సల్లావుద్దీన్ వడిచర్ల కృష్ణ యాదవ్ రిటైర్డ్ ఎంఈఓ బండారు రవి వర్ధన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్రె నరేష్ భూమార్ సత్యనారాయణ సీనియర్ నాయకులు సాల్వేర్ ఉపేందర్ చిన్నగారి బలరాం చందుపట్ల విశ్వేశ్వరరావు జిల్లా లీగల్ సేల్ అధ్యక్షులు నిషాంగి విద్యాసాగర్ నాకోటి రాము సిరికొండ శివకుమార్ గుమ్మి ఢిల్లీ రమేష జిల్లా ఉపాధ్యక్షులు సోమ రవీందర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోకల యాదగిరి బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని జితేందర్ నల్ల మాస రవి మైనార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దయాలా శ్రీశైలం గ్యాస్ చిన్న చామల సేన హీరేకర్ శ్రీనివాస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ వేషాల ఉమాకాంత్ ఎంఎ హమీద్ మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎడ్ల శ్రీనివాస్ ముదిరాజ్ శివాలయం డైరెక్టర్ నరాల జంగయ్య ఎండి హాతిక్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ వింగ్ నూతన భవనం వినియోగంలోకి తేవాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జనసముద్రం కరీంనగర్ ఆగస్టు 12**
స్థానిక కారా?నగడ్డలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల( సైన్స్ వింగ్)కు చెందిన నూతన భవనంలో సౌకర్యాలు కల్పించి తరగతులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కళాశాలను సందర్శించిన కలెక్టర్ జరుగుతున్న మౌలిక సదుపాయాలు, మరమ్మతు పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కళాశాల ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను



తొలగించాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలకు ఎటువంటి మరమ్మతులూ చేపట్టరాదని, వాటన్నింటినీ పూర్తిగా తొలగించాలని అన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.15 లక్షలను టాయిలెట్స్, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు, తరగతి గదుల్లో అత్యవసర మరమ్మతుల కోసం వినియోగించాలని అన్నారు. కళాశాల ఆవరణలో చేపట్టిన నూతన భవన నిర్మాణం నాలుగేళ్ల క్రితం ఆగిపోయినందున ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన డోర్లు, కిటికీలు, బ్లాక్ బోర్డ్స్, ఫర్నిచర్, బెంచీలు వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ వెంకటరమణచారి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**జనసముద్రం న్యూస్ తిమ్మాపూర్, ఆగస్టు 12**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనుల పురోగతిపై నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన



ఎంపీడీవోలు,హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఇందిరమ్మ ఇంటి పథకం అమలు, ఇళ్ల నిర్మాణాల ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం కవ్వంపల్లి మాట్లాడుతూ లబ్ధిదారులంతా వెంటనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసి ఇతరులకు ఇవ్వాలన్నారు. గృహనిర్మాణ సంస్థ అధికారులు,ఎంపీడీవోలు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లబ్ధిదారులకు తగు సూచనలు చేయాలన్నారు.బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం జరగకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు వీవీ వరలక్ష్మ, జి.కృష్ణప్రసాద్, వి.సురేందర్, డి.శ్రీనివాస్, కె.ప్రవీణ్, వై.శశికళతోపాటు ఆయా మండలాల హౌసింగ్ ఏఈలు,అధికారులు పాల్గొన్నారు.

# సమరశీల విద్యార్థి ఉద్యమాల సారధి ఎఐఎస్ఎఫ్

- రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొయ్యడ సృజన్ కుమార్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్, ఆగస్టు 12**
విద్యారంగ సమస్యలపై దేశవ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించి విద్యార్థులకు అండగా నిలిచిన ఘనత అఖిల భారతీయ విద్యార్థి సమాఖ్యకు దక్కుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు. మంగళవారం ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గీతభవన్ చౌరస్తాలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దేశంలో మొట్ట మొదటగా ఏర్పడిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్ అన్నారు.1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని బెనారస్ విశ్వ విద్యాలయంలో “చదువు, పోరాడు నినాదంతో, శాంతి అభ్యుదయం, శాస్త్రీయ సోషలిజం లక్ష్యాలతో” ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో పాలుపంచుకున్న సంస్థ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో క్రియ శీలక పాత్ర పోషించిందని అన్నారు. ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురవుతున్నదని,ప్రభుత్వాలు విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్



విడుదల చేయకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నాయని తెలిపారు.కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు ప్రభుత్వాలు ఊడిగం చేస్తున్నాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ప్రగతిశీల పోరాటాలకు విద్యార్థిలోకం సిద్ధం కావాలని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, మచ్చ రమేష్, హేమంత్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపెల్లి రాజు, బోనగిరి మహేందర్, తాళ్ళపల్లి లక్ష్మణ్, యుగంధర్, కసిరెడ్డి సందీప్, జ్ఞానేశ్వర్, బోయిని విష్ణు, వెంకటేష్, శ్రావణి, రమ్య, సహస్ర, మనస్విని, మాధవి, స్వప్న, స్వాతి తదితరులు పాల్గొన్నారు

# ఎగ్గిడి సంపత్ కుటుంబానికి అండగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం.

- లక్ష రూపాయల సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం నాయకులు.



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఎగ్గిడి సంపత్ కురుమ అనే గొర్రెల కాపరి యొక్క వంద గొర్రెలు కుక్కల దాడి వల్ల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య . తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం , రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశం , మంగళవారం రోజు కురుమ సంఘం సభ్యుల సమక్షంలో ఆ కుటుంబాన్ని పరామర్శించారు..ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకొని ఓదార్చి, వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయన్నీ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. బీర్ల అయిలయ్య సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా విషయాన్ని తెలిపి ,ప్రభుత్వం నుండి సహాయం అందవిధంగా చేయాలన్నారు.

# డయాలసిస్ పేషెంట్ కి అండగా నిలిచిన పిట్టల నాగరాజు



**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ ఆగస్టు 12**
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో వినయ్ నగర్ 137 డివిజన్ లో వాచ్ పై నగర్ లో నివాసం ఉంటున్న జ్యోతి అనే నిరుపేద వృద్ధురాలికి రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ కొరకు నిమిత్యం ఖర్చులకు మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా 10,000 రూపాయలు ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ జ్యోతి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశిస్తూ తనకెప్పుడూ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తూ అలాగే మైనంపల్లి హనుమంతరావు స్ఫూర్తితో మరో ఎన్నో సేవలు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్థుల పెద్దమ్మ తల్లి బోనాల పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ కమీషర్ వినతి పత్రం ...

- ముదిరాజ్ కులనాయకులు



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణంలో ఆగస్టు శ్రావణమాసం లో ఈ నెల 16,17వ తేదీన సామూహికంగా జరగబోయే ముదిరాజ్ కులస్థుల పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ,పట్టణ ట్రాఫిక్ పోలీసులకు మరియు భువనగిరి మున్సిపల్ కమీషర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ముదిరాజ్ సంగం నాయకులు ,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహ్మా మాట్లాడుతూ చాలా సంవత్సరాల తరువాత భువనగిరిలోని ముదిరాజు కులస్తులు అందరూ కలిసి ఒకేసారి బోనాల పండుగ జరుపుకోవటం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సాధు విజయ్ ఉడుత భాస్కర్ కొల్పుల నాగరాజ్గుర్రాల మల్లేష్, బరిగే శంకర్,కొలుపుల గణేష్,బండి మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర



**జన సముద్రం న్యూస్ : ఆగస్టు 12 (పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి)**
బిజెపి జాతీయ పార్టీ , రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, తిరంగా ర్యాలీ యాత్ర చీకరాయిలో ప్రారంభమై భోజన్నపేట, హనుమంతునిపేట, ధర్మాబాద్ ,ముత్తారం ,గౌరెడ్డిపేట ,రాఘవపురం మీదుగా పెద్దపల్లి వరకు కొనసాగడం జరిగినది అన్నారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే



రాజకీయేతర ఉద్యమంల దేశవ్యాప్తంగా చేపడుతున్న తిరంగ యాత్రను పెద్దపల్లి మండలంలో నిర్వహించడం జరిగింది అన్నారు. జాతీయ పతాకం చేత పట్టుకొని యాత్ర నిర్వహించము అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే విధంగా ఈ యాత్ర కొనసాగింది అన్నారు.ఈ యాత్ర మండల స్థాయిలో స్థానిక ప్రజల భాగస్వామ్యంతో యాత్రను సమ్మిళితంగా, శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించాము అన్నారు. భారత సైనికుల సేవలను గౌరవించేందుకు బిజెపి కార్యకర్తలు,జాతీయవాదులు ఈ యాత్రలో చురుకుగా పాల్గొని దేశభక్తిని చాటారు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు, సీనియర్ నాయకులు తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్రావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, ఈర్ల శంకర్, మండల ఉప అధ్యక్షులు సబ్బు మల్లయ్య, మెడగొని శివయ్య, కార్యదర్శులు రెడ్డి శ్రీకాంత్, శిలారపు మహేష్, మేకల తిరుపతి పడాల శ్రీనివాస్ పడాల వీరేశం బుర్ర సదానందం,పూరెల్ల రాజేశం, బోదాసు అంజి, తాళ్ల సతీష్, గుడ్ల సతీష్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ముంజ రాజేందర్, ఆనందరావు, వేల్పుల సురేందర్, వేల్పుల హరీష్, నక్క శ్రీనివాస్, లింగయ్య, ఒక్క అంజి పలువురు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు

- ప్రతీ గడపగడపకు సంక్షేమ ఫలాలు
- మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చుతున్నాం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశీర్వదించండి
- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 13 నల్గొండ జిల్లా. చందంపేట**





చందంపేట మండలంలోని రేకులగడ్డ రోడ్డు నుండి నల్లచెలముల గ్రామం వరకు 1.60 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్తగా రేషన్ కార్డులు,రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ,రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ.10 లక్షల పెంపు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు తీసుకు వచ్చినట్టు చెప్పారు. ప్రతి కుటుంబానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మరోవైపు గ్రామ గ్రామాన ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు చెప్పారు. తమ సేవలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. చందంపేట మండలంలోని పెద్దముల గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,మండల ముఖ్య నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాయల్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధినేత షఫీ జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.13) జనసముద్రం న్యూస్**



భువనగిరి పట్టణానికి చెందిన రాయల్ డయాగ్నొస్టిక్ సెంటర్ అధినేత మొహమ్మద్.షఫీ జన్మదిన సందర్భంగా మైనారిటీ జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు మొహమ్మద్.షానూర్ బాబా వారికి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు మైనారిటీ జర్నలిస్ట్ లు ఇబ్రహీం, సుజావద్దీన్, రెహమాన్, రషీద్, ఫిరోజ్, మిస్బ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో లాభాల్లో వాటా హక్కు సాధించిన మహానేత అమరజీవి కామ్రేడ్ కే,ఎల్. మహేంద్ర అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జీడీకే 11 వ ఇంక్లైన్ నాయకులు పేర్కొన్నారు

**జనసముద్రం న్యూస్ : ఆగస్టు 12 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**





ఆర్.జీవన్ గోదావరిఖని 11 ఇంక్లైన్ లో మంగళవారం రోజు కామ్రేడ్ కే,ఎల్. మహేంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కామ్రేడ్ గొడిశల నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి సీనియర్ నాయకులు యాకయ్య, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ యాస శ్రీనివాస్ పాల్గొని కేఎల్ మహేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి అయిన మాట్లాడుతూ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమ్మెల వలన సింగరేణి నష్టాలు వస్తే అని కనుక సమ్మె చేస్తే బొగ్గు గనులు మూసి వేస్తమని చెబితే అన్నాడు. కేఎల్. మహేంద్ర సమస్త లాభాలు వస్తే లాభాలలో 10 శాతం వాటా కార్మికులకు ఇస్తామని ఒప్పందం చేసుకొని దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లో లేని లాభాల వాటా హక్కు సాధించిన మహానీయుడు. ఈయన చివరి వరకు 2007 ఆగస్టు 12న తుది శ్వాస వదిలారు నేడు సింగరేణిలో పని చేస్తున్న కార్మికులు అనుభవిస్తున్న లాభాల వాటా కేల్ మహేంద్రా కృషి ఫలితమే అని గమనించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ నాయకులు చెప్పాలా భాస్కర్, పొన్నం రంజిత్, గడ్డం బాలకృష్ణ, కత్తుల మల్లేష్, కళ్యాణ, రియాజ్, సాయి కృష్ణారెడ్డి, పెరుగు రాజేష్, మందల కిరణ్, సురేష్, వెంకటేష్, క్రాంతి, రఘు, వీరితోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన ఏకైక విద్యార్థి సంఘం ఎఐఎస్ఎఫ్

- ప్రభుత్వ విద్య పరిరక్షణకై, నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు
- విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా
- ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్
- దేవరకొండ లో ఘనంగా ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 13 నల్గొండ జిల్లా. దేవరకొండ**



మంగళవారం నాడు దేవరకొండ పట్టణ కేంద్రంలో ఎఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివ కుమార్ ఎఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాన్ని ఎగురవేశారు అనంతరం మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆవిర్భావించి మా అంతం చూసిన స్వాతంత్ర్యోద్యమ పంతం వీడం అంటూ దేశ స్వాతంత్ర్య రణరంగ సంగ్రామ పోరాటంలో ఎంతో మంది యువ కిషోరాలను బలిదానం చేసిన ఏకైక విద్యార్థి సంఘమని,భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చెర నుంచి మాతృభూమి విముక్తికై 1936 ఆగస్టు 12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భావించి దేశ స్వాతంత్రోద్యమంలో అసమాన పోరాటాలు నిర్వహించి, ఎంతో మంది విద్యార్థులను త్యాగం చేసిందని కొనియాడారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 89 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా పోరాటాలే ప్రాణంగా విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యారంగ సమస్యలపై చదువు.పోరాడు అంటూ దేశ వ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్ఎఫ్ అని, విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అని పోరాటం చేసిందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో, మలిదశ తెలంగాణ ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన సంఘం ఎఐఎస్ఎఫ్ అని అన్నారు. ఎంతో మంది రాజకీయ వేత్తలను, మేధావులను అందించిన చరిత్ర ఎఐఎస్ఎఫ్ కు ఉన్నదని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం, 18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో, హాస్టల్ల సమస్యలపై, విద్య వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించిందని, 90 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఎఐఎస్ఎఫ్ ఉద్యమ స్పూర్తితో నేటి పాలకులు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, అసమానతలతో కూడిన నూతన జాతీయ విద్యా విధానంకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు కొమ్ము భాను,దాసరి శివ,సైదులు,నారిమల్ల స్టాలిన్, హన్మంత్,వినయ్, మహేష్, కిరణ్, మధు, అనూష, మాదవి అంజలి,బన్నీ,శృతి, శ్రావ్య, అనుష, మల్లేశ్వరి, లక్ష్మి తదితరులు వున్నారు

# స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

- బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.13) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్వీ బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు సమీపిస్తున్న నేటికీ విద్యాశాఖకు మంత్రిని నియమించలేదని,ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న దాదాపు 8వేల కోట్ల స్కాలర్ షిప్ బకాయిలును ప్రభుత్వ విడుదల చేయకపోవడంతో,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పేద విద్యార్థులు ఉన్నత చదువుకి దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.నూతన విద్యసంవత్సరం ప్రారంభమైన తరుణంలో,పెండింగ్ బకాయిలు కాలేజీ యజమానిలు విద్యార్థులను పీడించి డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు.

# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం - ట్రంప్ కు మోడీ దాసోహం కావొద్దు

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.13) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**



అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని,ట్రంప్ కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని,ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు.మంగళవారం రోజున బీబీనగర్ లో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి 73 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ లో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా,ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా,సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా,పొలిట్ బ్యూరో సభ్యులుగా,అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ,దశను నిర్దేశించారని అన్నారు.వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ కు మోకరిల్లిపోతున్నదని,అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని మార్చాడని అన్నారు.అమెరికా ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి మన దేశం మీద రోజుకో పద్ధతిన టారిఫ్ లు విధిస్తూ తన పెత్తనాన్ని చెలాయిస్తున్నదని అన్నారు.రష్యా-ఉక్రెయిన్,పాలస్తీనా-ఇజ్రాయిల్,ఇరాన్-ఇజ్రాయిల్,ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధాలు చేపిస్తూ,ఆయుధాల వ్యాపారాన్ని చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతాన్ని కలిగిస్తున్నదని అన్నారు.భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ,పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,పొట్ట యాదమ్మ, బండారు శ్రీరాములు, నోముల ఎల్లారెడ్డి, లింగాల బాలయ్య,తోకల రఘుపతి, పర్వతం తిరుమలేశ,పొన్న మల్లేశ,పిన్నీటి రాజేష్, పాశం మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబుబాబాద్ జిల్లా: కొత్తగూడ మండలం లోని పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలను పరిశీలించిన ఎస్సై రాజ్ కుమార్

**జన సముద్రం న్యూస్ కొత్తగూడ (ఆగస్టు 13 2025)**



మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో భారీగా కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి ప్రవహిస్తున్న వాగులను పరిశీలించిన కొత్తగూడ ఎస్ఐ రవికుమార్ వర్షాలు తగ్గేంతవరకు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని మండలంలోని ప్రజలు ఎట్టి పరిస్థితిలో చేపలు వేటకు వెళ్ళవద్దని తెలియజేశారు ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద గ్రామపంచాయతీ ట్రాక్టర్లు అడ్డుగా పెట్టి సిబ్బందిని కాపలా పెట్టారు ప్రవహించే వాగుల వద్ద పోలీస్ సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 13 నల్గొండ జిల్లా. దేవరకొండ**



దేవరకొండ పట్టణంలో సాయి రమ్య పంక్షన్ హల్ లో జరిగిన బత్తుల రవి కుమార్తె ప్రీతి వివాహ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ ఎస్వీ నియోజకవర్గ అద్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ వాజిద్ పాషా,యువజన విభాగం నాయకులు అఫ్రోజ్, సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు గుండాల వెంకట్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# ఆన్‌లైన్ డెలివరీ మోసాలుజాగ్రత్త జిల్లా స్ పి అశోక్ కుమార్

**జగిత్యాల నియోజకవర్గం ఆగస్టు 12**

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీల ప్రత్యేక ఆఫర్ రోజులలో ఆర్డర్ చేసిన వస్తువులు రాకపోవడం, నకిలీ వెబ్‌సైట్లు ద్వారా మోసాలు జరుగుతున్నాయిఅని విద్యార్థులు, ఐటీ ఉద్యోగులు ఎక్కువగా బలవుతున్నారు. అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారానే ఆర్డర్ చేయాలిఅని అశోక్ కుమార్ అన్నారు లోన్ మోసాలతో రైతులు, గృహిణులను లక్ష్యంగా చేసుకుని నకిలీ లోన్ యాప్స్, వ్యక్తులు తప్పుడు వాగ్దానాలతో డబ్బు మోసం చేస్తున్నారు. అనుమతి లేని యాప్స్‌కు లేదా అపరిచితులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వవద్దు అలాగే నకిలీ కస్టమర్ కేర్ మోసాలు వ్యాపారులు, స్వయం




ఉపాధి దారులు నకిలీ హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేసి ఓ టీ పి బ్యాంక్ వివరాలు చెప్పడం వల్ల భారీ నష్టాలు చవిచూస్తున్నారు అధికారిక వెబ్‌సైట్ లేదా బిల్లులోని నంబర్లను మాత్రమే ఉపయోగించాలి స్టాక్ మార్కెట్‌లో అధిక లాభాలు వస్తాయని చెప్పి నకిలీ యాప్స్, వెబ్‌సైట్ల ద్వారా మోసగాళ్లు డబ్బు దోచుకుంటున్నారు. అధికారికంగా నమోదు అయిన బ్రోకరేజ్ సంస్థల ద్వారానే పెట్టుబడి పెట్టాలి పార్ట్‌టైమ్ ఉద్యోగ మోసాలా తో ముఖ్యంగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్‌లో తప్పుడు ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి రిజిస్ట్రేషన్ ఫీజు పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు. ఉద్యోగాల కోసం గుర్తింపు ఉన్న ప్లాట్‌ఫామ్‌లను మాత్రమే ఉపయోగించాలి ప్రజలు ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ లో ఫిర్యాదు చేయాలి ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ సి ఇ ఐ ర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహముద్ , కానిస్టేబుల్ అజర్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం అంటే ఇదేనా

- మోడీ ప్రభుత్వానికి పోయేకాలం దాపురించింది.
- రాహుల్, ప్రియాంక, ఖర్గేల అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన షాద్ నగర్ కాంగ్రెస్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**



300 మంది ఎంపీలు నిరసన చేస్తే కనిపించట్లేదా. రాజ్యాంగాన్ని సైతం ఖూనీ చేస్తున్నారు మోడీకి తొత్తుగా ఎన్నికల కమిషన్ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఫైర్ ఓటు చోరీ పై దేశవ్యాప్తంగా నిరసన జ్వాలలు రేగుతాయనీ హెచ్చరిక. దొంగ ఓట్లపై పోరాడుదాం.. మీడియాకు ఎమ్మెల్యే శంకర్ పిలుపు. మోడీ సర్కార్ కు ఎన్నికల కమిషన్ తొత్తుగా మారిందని, దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుందని ఇది దేశ సమగ్రతకు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కేంద్ర ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడారు. ఎన్నికల కమిషన్ తీరును తప్పుపట్టారు. తమది రాజకీయ పోరు కాదని రాజ్యాంగాన్ని కాపాడే పోరు అని అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన కుటుంబం రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సమంజసంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీకి నిరసనగా చేపట్టిన పోరాటానికి ప్రజల నుంచి భారీ స్పందన వస్తుందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. పార్లమెంటులో సాక్షాదారాలతో సహా ఓట్ల చోరీపై మాట్లాడితే ఎన్నికల కమిషన్ మోడీ ఆదేశాలతో కుట్రపూరితంగా నోటీసులు జారీచేసి అరెస్టు చేయడం తగదన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై విపక్షాలు పోరాటం చేస్తున్నాయని అన్నారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు ఉండాలన్న నిబంధన పై తమ పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. విచ్చలవిడిగా అనేక నియోజకవర్గం బిజెపి ప్రభుత్వం గద్దెనెక్కిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ జాతీయ నేత మల్లికార్జున కార్గేలను అరెస్టు చేయడం తగదని హెచ్చరించారు. రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు ఎన్నికల కమిషన్ జవాబు ఇవ్వకుండా నోటీసులు జారీ చేసి అరెస్టు చేయడం ఏమిటని దేశంలో ప్రజాస్వామ్యం ఉందా లేదా అని ప్రశ్నించారు. పోలీసుల ద్వారా పోరాటాలను అణచివేస్తే ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని హెచ్చరించారు. రాహుల్ అరెస్టుపై స్పందించిన ప్రతిపక్ష పార్టీల నేతలు ఎంపీలు ప్రియాంక గాంధీ, అఖిలేష్ యాదవ్, శరత్ పవర్, టి ఆర్ బాలు, ప్రియాంక చతుర్వేది ఇలాంటి నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారని ధన్యవాదాలు తెలిపారు. మోడీ ప్రభుత్వంతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై బిజెపిని ఎన్నికల్లో గెలిపిస్తుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు ప్రతిపక్షాలు 300 మంది ఎంపీలు ఒక్కటై నిరసన ప్రదర్శన చేపడితే బీజేపీ సర్కార్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎమ్మెల్యే శంకర్ అన్నారు

### దొంగ ఓట్లపై పోరాడుదాం మీడియాకు ఎమ్మెల్యే పిలుపు

దేశవ్యాప్తంగానే కాదు తెలంగాణ రాష్ట్రంలో షాద్ నగర్ నియోజకవర్గంలో కూడా అనేక చోట్ల దొంగ ఓట్లు జాబితాలో నమోదు అవుతున్నాయని ఎమ్మెల్యే శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నందిగామ మండలంలోని మొదళ్ల గూడా గ్రామంలో కూడా అనేక దొంగబొట్టు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. సంబంధం లేని వారి ఇతర రాష్ట్రాలకు చెందిన వారి ఓట్లు జాబితాలో నమోదు చేస్తే దానిని పసిగట్టి ఫామ్ 7 దరఖాస్తు చేస్తే హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఓ యూనివర్సిటీ కి సంబంధించిన ఇతర రాష్ట్రాల దేశాల విద్యార్థులకు కూడా ఓటు హక్కును జాబితాలో కల్పించాలని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తను చేసిన కుట్ర ఎక్కడ బయటపడుతుందోనని ముందస్తుగా హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. మూడు రోజుల్లో మొదలగుడా గ్రామానికి విలేకరుల బృందం వెళ్ళండి స్వచ్ఛందంగా మీరే పరిశీలించండి మీడియాకు కావలసిన ఏర్పాట్లు అన్నీ చేస్తాం వాస్తవాలు ఏమిటో ప్రజలకు వివరించండి దొంగ ఓట్లతో జాబితాలు సిద్ధం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపొందేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బిజెపి బిఆర్ఎస్ ఒకటి

బిజెపి బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని కాంగ్రెస్ ఆదివాసి గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్ ఆరోపించారు. పార్లమెంటులో చోరీ ఓట్లపై ప్రతిపక్షాలు గళం విప్పితే తెలంగాణలో ఒక్క బీఆర్ఎస్ నాయకుడు కూడా బిజెపి తీరును ప్రశ్నించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బిజెపితో కుమ్మక్కై మిన్న కుండిపోయారని ఆయన ఆరోపించారు. గతంలో ఇక్కడ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి అంతర్గత ఒప్పందం చేసుకోవడంతో ఆ పార్టీకి ఒక సీటు కూడా రాలేదని అదేవిధంగా బిజెపికి కాంగ్రెస్ పార్టీతో సమానంగా 8 సీట్లు వచ్చాయని ఇదంతా వారి జిమ్మిక్కేనని రఘునాయక్ ఆరోపించారు. దొంగ ఓట్లపై మాట్లాడని బిఆర్ఎస్ పార్టీ కుయుక్తులకు ఇదో నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కూడా త్వరలోనే దొంగవుట్ల జాబితాపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ నేతలు కృష్ణారెడ్డి, జంగ నరసింహ యాదవ్, చెన్నయ్య, చంద్రశేఖర్, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజు గౌడ్, అగ్గనూర్ బస్వం, మహమ్మద్ ఇబ్రహీం, శ్రీను నాయక్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది - ఏనుగు సుదర్శన్ రెడ్డి

- రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోకపోతే విద్యార్థుల బాగోగులు ఎవరు చూసుకోవాలి
- విద్యార్థులకు ఓటు హక్కు లేదని పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దీనిపై వెంటనే స్పందించాలంటున్నా సుదర్శన్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్**





జవహర్ నగర్ లో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గేటు ముందు మురికి నీరు నిలవడంతో విద్యార్థులకు సమస్యగా మారిన మురికి నీరు ప్రభుత్వం అధికారులు ఏ ఒక్కరు పట్టించుకోకపోవడంతో సోషల్ మీడియా ద్వారా సమస్యలను తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి.వెంటనే స్పందించి పాఠశాలకు చేరుకొని అక్కడ పరిశీలించగా దోమలతో పెద్ద మురికి నీటి మడుగు గా మారినా స్కూల్లో పారుతున్న మూర్కినీటిని చూసిన సుదర్శన్ రెడ్డి వెంటనే స్పందించి అక్కడ స్థానిక బిజెపి నాయకులతో తనవంతుగా శ్రమదానం చేశారు.బీజింగ్ పౌడర్ తెప్పించి తన స్వయంగా మురికి నీటిలో దిగి సమస్య కొంతైనా తగ్గించాలని ఉద్దేశంతో,మురికినీటిలో బీచింగ్ పౌడర్ చల్లారు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి శాశ్వత పరిష్కారం చేయాలని తెలియజేశారు.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గానీ,స్థానిక ఎమ్మెల్యే కానీ,ఇక్కడ అధికారులు ఎవరూ పట్టించుకోక పట్టించుకోకపోవడం దీనివల్ల విద్యార్థులకు లేనిపోని రోగాలు వస్తాయని,విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్న స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి విద్యార్థులకు ఓటు బ్యాంకు ఎలాగో ఉండదు కదా అని,సమస్యను పట్టించుకోవడంలేదు కానీ,తాను మాత్రం జవహర్ నగర్ నా గుండెకాయ అని చెప్పుకొని తిరుగుతాడు.ఎలక్షన్ వచ్చినప్పుడు డబ్బులు పడేసే ఓట్లు వస్తాయని ఉద్దేశంతో,ఎటువంటి సమస్యను పట్టించుకోకపోవడం,ప్రజలపై ఇంత నిర్లక్ష్యం ధోరణ ఎందుకు,ఇప్పటికైనా ప్రజల సమస్యలు తీర్చాలంటూ,లేదంటే ప్రజలు తిరగబడే రోజులు ఎంతో కాలం లేదని అన్నారు.ఈ సమస్యపై స్థానిక బిజెపి నాయకులు రంగుల శంకర్ నేత,కుర్ర పుణ్యారాజు,మరాటి బాబు,వేపుల సన్నీ,ముచ్చర్ల యాదగిరి,శ్రీనివాస్ రెడ్డి,మహేష్ గౌడ్,కోమాకుల రాజు,లక్ష్మీరెడ్డి,శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల కరపత్రాలు ఆవిష్కరణ, ఆహ్వానం.

- ఇందు జ్ఞాన వేదిక ప్రబోధా సేవ సమితి ఎల్కతుర్తి శాఖ ఆధ్వర్యంలో.
- మండల అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి.

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్**



ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయంలో త్రైత సిద్ధాంతం,ఇందు జ్ఞాన వేదిక, ప్రబోధా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ తరపున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విశ్వావసు నామ సంవత్సరం శ్రావణమాసం తేదీ 16%-08-%2025 శనివారం నుండి తేదీ 17%-08-%2025 ఆదివారం వరకు నిర్వహిస్తున్నామని ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి కరపత్రములను ఎమ్మార్వో ప్రసాద్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో సారయ్య, పీహెచ్సీ వైద్యులు శ్రీనాథ్, శ్రీదేవి, భవాని , వెటర్నరీ డాక్టర్ దీపిక రెడ్డి చేతుల మీదుగా శ్రీ కృష్ణ జన్మాష్టమి కరపత్రాలు ఆవిష్కరించరు. దేవదేవుడైన జగద్గురువు శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలు ఊరు ఎరిగింపు పల్లకి సేవ కార్యక్రమాలు పూర్వకాలంలో 11 రోజుల వేడుకలుగా ఉండేవని కాలక్రమమున తగ్గిపోయాయని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మళ్లీ పూర్వ వైభవం తెలియజేసి జన్మాష్టమి వేడుకలను 11 రోజులు చేసే విధంగా దైవ విధానాన్ని తెలియజేశారని, ఆధ్యాత్మిక గ్రంథాలు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 గ్రంథాలు రచించి అందించారని ఎంతో విలువైన దైవ జ్ఞానము ఆ గ్రంథాల్లో ఉంది అనే విషయం ప్రజలందరూ గమనించాలని ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో దైవభావంతో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి సేవా,పూజ కార్యక్రమంలో పాల్గొని దైవ జ్ఞాన అనుగ్రహాన్ని పొందవలసిందిగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి మండలం శాఖ అధ్యక్షులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి, శ్రీరామోజు సతీష్ చారి, కందుకూరి మహేష్ చారి, నల్ల రాజిరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమం...

- మర్రిపాడు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ అంగన్వాడి కేంద్రాల్లో,
- పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ.
- మండల వైద్యాధికారి డాక్టర్ అద్దంకి గోపినాథ్.



మర్రిపాడు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ అంగన్వాడి కేంద్రాల్లో జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమం అందులో భాగంగా మర్రిపాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అద్దంకి గోపినాథ్ ఆధ్వర్యంలో 1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమం జరిగింది, అనంతరం జవహర్ నవోదయ విద్యాలయం నందు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రతి ఒక్కరు క్రమము తప్పకుండా ఆరు నెలలకోసారి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించడం జరిగింది, తద్వారా విద్యార్థులు రక్తహీనతకు గురి కాకుండా ఉంటారని,విద్యార్థులు టాయిలెట్ కు వెళ్ళే సమయములో కాళ్ళకు చెప్పులు ధరించాలని, త్రాగునీరు తాగే ముందు తినే ముందు చేతులు తరచూ శుభ్రం చేసుకున్నడంతో విద్యార్థులు అనారోగ్యము బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని చదువులో,ఆటలలో రాణించగలరని విద్యార్థులకు తెలపడం జరిగింది.అదేవిధంగా పోలిరెడ్డి పల్లి జడ్పీ హైస్కూల్లో వైద్యాధికారి.డా.షేక్. మష్కూరు అహ్మద్ పాల్గొని జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమమును ఉద్దేశించి, విద్యార్థులకు సూచన సలహాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ షేక్.జావీద్,స్థానిక వైద్య,ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# టై, బెల్టు,బ్యాడ్జి పంపిణీ చేసిన: తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు , బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు - దారమోని గణేష్.

**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ ఆగస్టు**



ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం ,కల్వకుర్తి మండలంలోని పంజుగుల ప్రాథమికోనత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ మిత్రుడు ఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి అనే ప్రవాస భారతీయుడు సహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల్ గ్రామంలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగా సహకరిస్తుంటారని, ఈరోజు పాఠశాల విద్య

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలి

### ఆకట్టుకున్న నవరస ఆర్ట్స్ కళాకారుల ప్రదర్శన

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఆగస్టు12**

ఏ కొద్ది ప్రోత్సాహం ఇచ్చినా నాటక రంగం ఉజ్వలంగా వెలుగొందుతుందనిప్రముఖ దర్శకులు బొట్టా వేణు పేర్కొన్నారు. సాగర తీరంలో సైబర్ నేరాలు ఇతివృత్తంతో ప్రఖ్యాత నట శిక్షకులు, దర్శకులు, పలు అవార్డుల గ్రహీత నవరస మూర్తి దర్శకత్వంలో ముళ్ళ తీగలు వీధి నాటిక ప్రదర్శన జరిగింది. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు సాయి ,యశ్వంత్, నీరుపం, హర్షిని శ్రీ ,ముకుంద, తేజ ,మదన్, రోహిత్,నారాయణ తదితరులు నటించారు. వాయిద్య సహకారం డప్పు ప్రసాద్ అందించిన ఈ నాటికను ప్రఖ్యాత వీధి నాటిక సృష్టి కర్త, ప్రోత్సాహకాలు, దర్శకుల్లో విఖ్యాతి పొందిన , దండు నాగేశ్వరరావు రాశారు.

ఈ సందర్భంగా బొట్టా వేణు మాట్లాడుతూ మాస్టర్ నవరస మూర్తి నిర్దేశకత్వంలో మరింత మంది



నటులు రంగ స్థలం, బుల్లి తెర, వెండి తెరలకు పరిచయం కావాలన్నారు.

సైబర్ నేరాలు ఆధారంగా ముళ్ళ తీగల మీద పడితే ప్రమాదం అని తెలిసి కూడా లెక్కచేయకుండా వాటి జోలికి వెళితే మనిషి మృత్యువాత పడే పరిస్థితి ఉందనేది ఇతివృత్తం. ఇప్పుడు యువత జీవితం అలానే తయారయింది. యువత కాదు పెద్దలు కూడా సెల్ ఫోన్లో విజ్ఞానం ఉంది అజ్ఞానం ఉంది. అంతేకాదు అంతుచిక్కని టెక్నాలజీ ఉంది . అది మంచికి వాడుకుంటే మల్లెపూల తోట చెడుకు వినియోగిస్తే ముళ్ళ తీగల బాట ఏది కావాలో నిర్ణయించుకోవాల్సింది మనమే అనే కథాంశంతో కొన్నిసన్నివేశాలతోబహుజనహితంగాజనరంజకముగాముళ్ళతీగలునాటికప్రదర్శించడం ప్రబోధాత్మకంగా ఉంది. నవరసా తీయటం ఆర్ట్స్ అసోసియేషన్ నవరస మూర్తి విజయం సాధించారు.

పోలీసు శాఖ సహకారంతో రెండు రోజులు మూడు ప్రదర్శనసుకళాకారులువిజయవంతంగాప్రదర్శించారు. ఇందులో రచయిత దండు నాగేశ్వరరావు దర్శకులు నవరస మూర్తి, హేమ ఇమేజ్ నవరస నటీనటులతోప్రదర్శించడంఆకట్టుకుంది. ప్రశంసలు అందుకుంది.

## పేద కళాకారులకు రేషన్ పంపిణీ

- రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ
- సహకరించిన క్యాప్టన్ సర్వీస్ లిమిటెడ్ ఎండీ కొడాలి శ్రీకాంత్ కాంతికిరణ్ దంపతులు
- కొడాలి శ్రీకాంత్ కాంతి కిరణ్ పుణ్య దంపతులను అభినందించిన కళాకారులు



**జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం, విశాఖపట్నం,ఆగస్టు12**

మహా విశాఖ నగరంలోని కళాకారులకు నిత్యావసర సరుకుల పంపిణీ వేడుకగా జరిగింది. గత కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా క్యాప్టన్ సర్వీస్ లిమిటెడ్ ఎండీ కొడాలి శ్రీకాంత్ కాంతికిరణ్ దంపతుల సౌజన్యం తో నిర్వహించే ఈ పంపిణీ మంగళవారం జరిగింది. మద్దిలపాలెం కృష్ణాకాలేజి హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ ప్రాంగణంలో ఈ పంపిణీ జరిగింది. రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ గౌరవ సలహాదారు కొడాలి శ్రీ కాంత్ పుట్టిన రోజును కళాకారుల సమక్షంలో జరుపుకుని ఆత్మీయ బాంధవ్యాన్ని ఆయన పంచారు.

రసజ్ఞ వ్యవస్థాపకులు డా. వేమలి త్రినాథరావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమం ఆద్యంతం రసవత్తరంగా జరిగింది. పాటలు, అభినందన ప్రసంగాలు, కళాహృదాయుల ప్రదర్శనలతో కళ రూపాలప్రదర్శనలతోఆద్యంతంవేడుకరమణీయంగా జరిగింది. అతిథుల ప్రసంగాలు కూడా స్ఫూర్తిదాయకంగా సాగాయి. తమ కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఘనంగా ఏర్పాటు చేసిన క్యాప్టన్ సర్వీస్ లిమిటెడ్ ఎండీ కొడాలి శ్రీ కాంత్ కాంతి కిరణ్ దంపతులకు, కళా హృదయంతో కళాకారులహృదయ పూర్వకంగా అభినందించారు,, కళాకారుల పక్షాన నిలిచి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమనీ విజయవంతంగా నిర్వహించినా ప్రముఖ రంగస్థల దర్శకులు స్కూల్ ఆఫ్ డ్రామా ప్రొఫెసర్ డాక్టర్ వేమలి త్రినాథ రావు ను పలువురు వక్తలు కళాకారులు అభినందించారు,, తమకు రేషన్ పంపిణీ కార్యక్రమం జరిపించిన డా.వేమలి త్రినాథరావు దయార్ధ గుణం పట్ల అందరూ హర్షంవ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ రెవరెండ్ సురేష్ కుమార్ పక్కి, ఆంధ్రాయూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎ. నరసింహారావు, మాజీ రిజిష్ట్రారు, ఎ.యు., లయన్స్ జిల్లా గవర్నర్ (2000-2001)మేనేజింగ్ ట్రస్ట్, లయన్స్ కాన్సర్ జనరల్ హాస్పిటల్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు, రసజ్ఞ పోషకులు ఎన్. శ్రీనివాస్ లు అతిథులుగా పాల్గొన్నారు. ఏటా లక్ష రూపాయలకు పైగా వెచ్చించి కళా కారుల కుటుంబాల పక్షాన అండగా ఉంటున్న కప్టన్ సర్వీసెస్ లిమిటెడ్ ఎండీ కొడాలి శ్రీకాంత్ కాంతి కిరణ్ దంపతులను కళాకారులు ముక్తా కంఠం తో అభినందించారు.డబ్బు అందరి దగ్గరా ఉంటుందనీ, దాతృత్వం సహాయ గుణం కొందరిలోనే ఉంటుందని అన్నారు. ఆ కోవలో ముందుండే కొడాలి శ్రీ కాంత్ కాంతి కిరణ్ ల సహృదయం ప్రశంసనీయం పలువురు వక్తలు అభినందించారు,, ఈ కార్యక్రమం లో సినీ రంగస్థల కళాకారులు వై అప్పారావు,సినీ రంగస్థల కళాకారిణి హేమా,గిరిధర్, మూర్తి,సినీ రంగస్థల కళాకారిణి ధనలక్ష్మి,డప్పు కళాకారుడు భాను ప్రకాశ్,ప్రజానాట్యమండలి కళాకారుడు బాలు,మరియు సూపర్ దూపర్ డాన్స్ కళాకారుడు మహేంద్ర(ఎన్టీఆర్,ఏయన్నార్,కృష్ణ,శోభన్ బాబు, అమితాబ్ బచ్చన్,జితేంద్ర,మిథున్ చక్రవర్తి) తదితరులు పాల్గొన్నారు,

## లింగపాలెం మండలంలో దళిత కుటుంబంపై కుల అహంకార వేధింపులు - మాల మహాసేన ఆగ్రహం

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఆగస్టు 12**



ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం, లింగపాలెం మండలం ములుగులంపాడు గ్రామ సర్పంచ్ రాజేష్ తన కుల అహంకారంతో ఒక దళిత కుటుంబాన్ని అనేక రకాలుగా వేధిస్తున్నారని మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలుగా రవికుమార్ తీవ్రంగా విమర్శించారు.

గత 15 ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న సరిపల్లి పెద్దిరాజు కుటుంబాన్ని అంతమొందించేందుకు సర్పంచ్ పన్నాగాలు పన్నుతున్నాడని ఆరోపించారు. తన భార్యపై లేనిపోని నిందలు వేయడం, గ్రామ పెద్దలను తన ఇంటికి పిలిపించి తనకు అనుకూలంగా వార్తలు రాయమని ఒత్తిడి చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు.రోజులు మారాయి, బానిసత్వం పోయింది.ఎప్పటికీ మేము మీ కింద బానిసల్లా బతకాలన్న రోజులు పోయాయి. ప్రశ్నించే వారిని అణచివేయడం మీ అవినీతి బయటపడిందనే భయమే అని రవికుమార్ అన్నారు.

ఎస్సీ/ఎస్టీ కేసు డిమాండ్ దళిత కుటుంబంపై ఇలాంటి వేధింపులు కొనసాగిస్తే సర్పంచ్‌పై ఎస్సీ/ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కుల అహంకార ధోరణి మానుకుని సమాజంలో అందరూ సమానమే అనే భావంతో ప్రవర్తించాలని హెచ్చరించారు. “లేకపోతే దళిత వర్గాలు మౌనంగా ఊరుకోవు ఖబర్దార్” అని స్పష్టం చేశారు.

## మాచర్ల లో ఈనెల 14న ఉదయం 10గం.లకు జరుగనున్న భారీ ట్రాక్టర్ ర్యాలీ పాల్గొననున్న నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 12**

“అన్నదాత సుఖీభవ” పథకం సమగ్రంగా అమలుపరచి పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేస్తూ.. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని శ్రీశైలం రోడ్ లో గల ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి నెహ్రూనగర్ వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ వరకు ఉదయం 10గం.లకు భారీ స్థాయిలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించటం జరుగుతుంది. ఈ భారీ ర్యాలీ లో మాచర్ల నియోజక వర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు. కావున టిడిపి, జనసేన, బిజేపి నాయకులు, కార్యకర్తలు టిడిపి కౌన్సిలర్స్, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్, టీడీపీ మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు నియోజకవర్గ రైతులు అందరూ ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొనాలని మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు కోరడమైనది.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు ఆగస్టు12:**




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎం.దుర్గాదేవి ఆధ్వర్యంలో బిక్కవోలు మండలంలోని 38 అంగన్వాడీ కేంద్రాలు, 37 పాఠశాలలు, 2 కాలేజీలలో ఒకటి నుండి19సంవత్సరాలలోపుపిల్లలకు ఆల్బెండజోల్ 400ఏంజి మాత్రలు నమిలి మింగించుట జరిగింది,

**ఈ సందర్భంగాడాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ**

మండలంలోగల అన్ని అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ మరియుప్రైవేట్ పాఠశాలలు,కాలేజీల వారందరూ మా సిబ్బందికి సహకరించడం వలన మొత్తం5157 పిల్లలకు గాను 4972 మందికి ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు మింగించుట ద్వారా 96.41 శాతం ఈరోజు సాధించడం జరిగిందని. మిగతా వారికి ఆగస్టు 20వ తారీఖున మాస్ ఆఫ్ కార్యక్రమంద్వారా 100 శాతం సాధించడం జరుగుతుందని. ఈ మాత్రల వల్ల పిల్లల కడుపులో పెరిగే రింగ్ వార్మ్,ఎలిక పాములు నివారించబడిపిల్లలురక్తహీనతనుండిరక్షించబడతారని, చదువులో జ్ఞాపకశక్తి, చలాకీ తనము విద్యలో ప్రావీణ్యత తెచ్చుకుందురని,అందుకు ప్రభుత్వం సంవత్సరానికి రెండు పర్యాయములు ఫిబ్రవరి మరియు జూలై, ఆగస్టు నెలలోఈకార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమం రాష్ట్రమంతా ఒకేరోజు జరగడం ద్వారా ఒకటి నుండి 19 సంవత్సరాల అంగనవాణి, స్కూల్, కాలేజీ పిల్లలందరికీ మేలు జరుగునని ఆమె తెలియజేశారు

ఈకార్యక్రమానికిసహకరించినమండలఅభివృద్ధి అధికారి వారికి మరియు మండల విద్యాశాఖ అధికారి వారికి, టీచర్లకు, వైద్యశాఖ, ప్రైమరీ హెల్త్ సెంటర్ల సిబ్బందికి, ఏఎన్ఎం, ఏం ఎల్ హెచ్ పీస్ కి, సూపర్వైజర్స్కి, ఆశా కార్యకర్తలకు,ఐ సి డి ఎస్- అంగన్వాడి సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ ఎం దుర్గాదేవి కృతజ్ఞతలు తెలిపారు..

## బంగారు బాల్యాన్ని నులి పేస్తున్న నులిపురుగులు డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జన సముద్రం )నాయక్, (రాజుపాలెం మండలం)**

కోట నెమలిపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలోఆరోగ్యంపైన అవగాహన మరియువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది




బంగారు బాల్యాన్ని ‘నులి’ పేస్తున్న వైనంనేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన వారోత్సవం ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కర్తవ్యం. భవిష్యతుల్లో పిల్లలు ఆరోగ్యవంతులుగాతయారైతేనేవారిలోనైపుణ్యాభివృద్ధి పెంపొందుతుంది. అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరముంది. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించాలి.అపరిశుభ్రతతోనే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి.గోర్లుపెరిగినప్పుడువాటినికత్తిరించుకోవాలి. అలా చేయకపోవడం వల్ల వాటిలో మట్టి చేరి అనారోగ్యానికి కారణమవుతారు. అలాగే పరిశుభ్రమైన నీరు తాగాలి. బహిరంగ ప్రవేశాల్లో మల విసర్జన చేయడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. భోజనం చేసేటప్పుడు శుభ్రంగా చేతులు కడుకోవాలి. కూరగాయాలను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడు మూతలు కప్పి ఉంచాలి. చిన్న చిన్న మన చిట్టి కాలు గృహవైద్యం తో నులిపురుగులను నిర్మూలించుకోవచ్చని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఈ క్రింది విధంగా తెలియపరిచారు వెల్లుల్లిపాయలను రసం తీసి ఒక చెంచాడు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కలుపుకొని తాగడం వల్ల పురుగులు చనిపోతాయి మరియు వేపాకులను కడిగి శుభ్రంగా దంచుకొని ఒక చెంచాడు రసము తో బాటు ఒక చెంచాడు తేనె కలిపి ఉదయము సాయంత్రము రెండు పూటలా ఒక రెండు రోజులు సేవించవలెను మరియు. సొంటి పొడి అరచెంచా ఒక చిన్న గ్లాసులో వేసి మరిగించి తేనెతో కలిపి త్రాగిన చో కడుపులో ఉన్న నులిపురుగులన్నీచనిపోతాయి అని తెలియపరిచారు

నులిపురుగులంటే ఏమిటి?.కలిగే అనర్థాలు

నులిపురుగుల వల్ల పిల్లలకు అనేక అనర్థాలు కలుగుతాయి.ముఖ్యంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు వారిలో నులిపురుగులు ఉంటే వారిలో అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు. వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయి. నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యత ను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుంది.

అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాల్సిందే

పిల్లలలోసాధారణంగామూడు రకాల నులిపురుగులు కనబడే అవకాశం ఉంది. ఏలిక పాములు, నులిపురుగులు, కొంకి పురుగులు ఉంటాయి. వీటిని నిర్మూలించేందుకుఅల్బెండజోల్‌మాత్రలువేసుకోవాలి. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలు 400ఎంజీలోసగం200ఎంజీ మాత్రను వేసుకోవాలి. మిగతా వారు 400 ఎంజీ మాత్రను వేసుకోవాలి. మాత్రను బాగా నమలాలి. భోజనం తర్వాత వేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒకో రోజు లేదా రెండు రోజుల్లో నులిపురుగులు ఉన్నట్లయితే మల విసర్జన ద్వారా పురుగులు బయటకు వెళ్తాయి. దీర్ఘకాలికవ్యాధిగ్రస్తులు, ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు వేసుకోకూడదు. నులిపురుగులు ఉన్నవారుమాత్రలువేసుకుంటేవికారం, వాంతులయ్యే అవకాశం ఉంది. స్వల్పంగా జ్వరం వచ్చే అవకాశముంది. దాని వల్ల భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు పేర్కొంటున్నారు.

తప్పనిసరిగా మాత్రలు వేసుకోవాలి

జిల్లాలోని1నుంచి19ఏళ్లపిల్లలందరూ నులిపురుగుల . మాత్రలు వేసుకోవడం ద్వారా చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల పెరుగుతుంది. .

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి శ్రీమతి శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్గొని కలిసి పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినారు మస్తాన్ బి మరియు నాగమణి ఏఎన్ఎం లు , సునీత ఆశలు ఉషారాణి ఉపాధ్యాయులు ఆయుష్ సిబ్బంది లక్ష్మి నారాయణ పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చిన సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి



**జనసముద్రంన్యూస్,బిక్కవోలు,ఆగస్టు12:**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, అధికారులుకలిసి సొసైటీప్రెసిడెంట్నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సొసైటి నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు తీరంగా ర్యాలీ జరిపారు అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులుఅర్పించారు

ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యతా కోసం తీరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని,భారతదేశము యొక్క ఔనత్యాన్ని చాటి చెప్పాలని,ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఆలోచనతో ప్రతి ఒక్కరు కూడా ఉండి ఈ కార్యక్రమం తమదిగా భావించి పాల్గొనడం జరిగిందని తెలిపారు

.ప్రతిఒక్కరూతమఇంటిపైజాతీయజెండానుఎగురవేయాలని పిలుపునిచ్చారు.అందరూ భారత మాతా కీ జై అంటూ నినదించారు కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారెడ్డి(దత్తుడు సుబ్బారెడ్డి) ఎంపీటీసీ చిన్నం వీర్రాఘవ రెడ్డి, గ్రామ సర్పంచ్ రామారావు,మల్లిడి కనకప్రసాద్ రెడ్డి (దొరబాబు)తేతలి సుబ్బారెడ్డి, రాజేష్, సొసైటీ కమిటీ సభ్యులు మండ సూర్యనారాయణ రెడ్డి, సింగంపల్లి దేవుడు మరియు గ్రామ ఎన్డీఏ నాయకులు ,కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మాకు వొద్దు విద్యుత్ స్మార్ట్ మీటర్లు

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఆగస్టు12,**

విద్యుత్ స్మార్ట్ మీటర్లు ప్రమాదం. ఇంటికి బిగించుకుంటే భారం. దళితు లకూ, గిరిజను లకు, రజకు లకు,నాయీ బ్రాహ్మకు లకు, రైతులకు, నేతన్న లకు,చేతి వృత్తి దారులకు నష్టదాయక మైన అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను ఇండ్లకు బిగించ వద్దని, ఇప్పటి కే పెరిగిన విద్యుత్ చార్జీలతో సతమత మవుతున్న దళిత, గిరిజనులపై ఇంకా అధిక భారాలు మోప వద్దని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) గాజువాక డివిజన్ కమిటీ,గొలగానిఅప్పారావు,(ఉపాధ్యక్షులు)సోమాధుల గణేష్, (ప్రధాన కార్యదర్శి) ఆధ్వర్యంలో 66, 73వ వార్డు పరిధి ఇందిరా కాలనీ, సింహగిరి కాలనీ లలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ, స్టిక్కర్లు అంటించి, పేదలపై అధిక భారాలు మోపే అదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఇంట్లోకి రానివ్వద్దని ప్రచారం చేస్తూ ఇందిరా కాలనీ లో కమ్యూనిటీ సెంటర్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గాజువాక సీపీఎం పార్టీ నాయకులు బంగారు నాయుడు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.సుబ్బన్న అధిక సంఖ్యలో గ్రామ దళిత ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి చదరంగం (చెస్) పోటీలలో సత్తా చాటిన పలనాడు జిల్లా క్రీడాకారులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 12**

గుంటూరులోనిఢిల్లీపబ్లిక్‌స్కూల్లోఆదివారం6వఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్- 2025 పోటీలు జరిగాయి. ఇందులో రాష్ట్రవ్యాప్తంగా 200 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన పల్నాడు చెస్ అకాడమీ క్రీడాకారులు అన్ని వయసు విభాగాలలో సత్తా చాటి బహుమతులు సాధించారు. అండర్-6 లో జోషువా మ్యాగ్నస్ అండర్-10 లో మేఘశ్రీ కోమలి, నీల్ ప్రజ్ఞాన్, ధన్విన్, కేదార్ ఆధ్య అండర్-12 లో సాత్విక్, లాలిత్యా, అక్షయ, అండర్-14 లో శాన్లీ మోజెస్, హేమత్రవి, అండర్-16 లో భార్గవ్ శ్రీనివాస్ నాయక్ పతకాలు సాధించారు.. ఈ విధంగా అన్ని వయసు విభాగాలలో




మొత్తం 11 మంది బహుమతులు సాధించారని, రాష్ట్ర స్థాయిటోర్నమెంట్లో పల్నాడు జిల్లాకు ఇన్ని బహుమతులు రావటం పల్నాడు జిల్లాకే గర్వకారణమని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు.

## మురుగు కాలువలను శుభ్రం చేయండి. గ్రామ ప్రజలు




**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 12:** దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు సైడ్ కాలువలలో నీటి ప్రవాహంసక్రంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలు ఇబ్బందిలకు గురవుతున్నట్లు స్థానిక కాలనీవాసులు వాపోతున్నారు. మురుగు కాల్వలలో నీ దోమలతో ఇబ్బందులకు పడుతున్నట్లు , విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్న కారణంగా స్థానిక అధికారులు సమస్యపై స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వివాహ రిషిప్షన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ ఆగస్టు 12:** రామాపురం మండలం రాచపల్లి గ్రామం, గంగానేరు కు చెందిన గాలివీటి బాలకృష్ణ రెడ్డి కుమారుడు శ్రీనాథరెడ్డి వివాహ రిషిప్షన్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డిపాల్గొనిఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో వైస్సార్సీపీ నాయకులు సర్పంచ్ వెంకటరెడ్డి, పెద్దిరెడ్డి,ఆదినారాయణరెడ్డి,వెంకట్రాంరెడ్డి,గణేష్ కుమార్ రెడ్డి,గోపాల్ రెడ్డి, లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తత నడుమ ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలు పోలింగ్ -70% పోలింగ్ -14న కడపలో కౌంటింగ్




**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 12:** ప్రతిష్టాత్మకంగా జరిగిన ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో మంగళవారం టిడిపి వైసిపి పార్టీలు దాడి ప్రతి దాడుల మధ్య పోలింగ్ జరిగింది బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగిన ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరిగింది సుమారు 70 శాతం పోలింగ్ జరిగింది ఈనెల 14న కడపఉర్దూయూనివర్సిటీలోకౌంటింగ్నిర్వహించనున్నారు పోలింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికి చిన్న కొత్తపల్లిలో వైసిపి టిడిపి పార్టీ శ్రేణులు దాడులు చేసుకున్నారు చేసుకున్నారువైసిపి ఏజెంట్ పై తెలుగుదేశం కార్యకర్తలు దాడిచేశారు మంటపం పల్లె పోలింగ్ బూత్ లో వైసీపీ టిడిపి శ్రేణులు పరస్పరం తోపులాట వ్యాగ్యవాదం చోటుచేస్తుంది మంటపంపల్లెలో కొద్దిసేపు పోలింగ్ ఆగింది చింతరాజు పల్లెలో ఉద్రిక్తత చోటుచేసుకుంది రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తలు దాడులు పాల్పడాలని వైసిపి నేతలు ఆరోపించారు వైఎస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షుడు కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి మంటపంపల్లెలో లో ఇరువురు తారసపపడడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి వైసిపి కార్యకర్తలపై దాడులు చేసి ఎన్నికలు ఏకపక్షంగా జరుపుకున్నారని వైసీపీ నేతలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఒంటిమిట్టలో ప్రశాంతంగా జరిగే ఎన్నికల్లో వైసిపి గుండాయిజం చేస్తే సహించేది లేదని మండపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు ఒంటిమిట్ట మండలంలో 30 పోలీస్ స్టేషన్లో సుమారు 700 మంది పోలీస్ బందోబస్తు మధ్య ఎలక్షన్లు జరిగాయి

## సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలి - సి ఏ చందు రాణి




**చిత్తూరు జనసముద్రం న్యూస్, ఆగస్టు 12:** సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా సఖి వన్ స్టాప్ సెంటర్ C.A చందు రాణి తెలిపారు ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలకు జరుగుతున్న అన్యాయాలు పట్ల న్యాయం పొందేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను ఆశ్రయిస్తే న్యాయ పరిష్కారం చూపుతామని తెలిపారు.. భార్యాభర్తల మధ్య గొడవలు జరిగితే కౌన్సిలింగ్ ద్వారా సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు... సఖి వన్ స్టాప్ సేవలను సద్వినియోగం చేసుకొని తగిన న్యాయం పొందాలని కోరారు.అలాగే వన్ స్టాప్ సెంటర్లో ముఖ్యం గా 5 రకాల సేవలు ఉన్నాయని పోలీస్ ,లీగల్ /మెడికల్ /కౌన్సిలింగ్/తాత్కాలిక వసతి మరియు వీటితో పాటుగా.. ప్రి మారిటల్ కౌన్సిలింగ్ కూడా ప్రారంభించారని అవివాహితులు.. పెళ్లి చేసుకోబోయే జంటలు ఈ సర్వీసెస్ ని వినియోగించుకోవాలని చెప్పారు.. మరియు పోస చట్టం ద్వారా మహిళలు పని ప్రదేశాలలో జరిగే లైంగిక వేధింపుల నుండీ తమను తాము ఇంటర్నల్ కంప్లైన్ట్ కమిటీ ద్వారా న్యాయం పొందవచ్చని వారికీ సహాయం అందుతుందని తెలియజేసారు..ఇవన్నీ కూడా మహిళా శిశు సంక్షేమ శాఖపీడీ వెంకటేశ్వరి గారి పర్యవేక్షణ లో జరుగుతాయని సెంటర్ అడ్మినస్ట్రేటర్ చందూరాణి తెలియజేసారు

## కుందుర్పిలో నులిపురుగుల మాత్రల పంపిణీ



**కుందుర్పి, జనసముద్రం న్యూస్, ఆగస్టు 12:** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కుందుర్పి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు జిల్లా లెప్రసి ట్యూబర్ క్యూలాసిస్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి, అనుపమ జేమ్స్ ఆధ్వర్యంలో నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలకు కొకసారి ఈ మాత్రలు ఇవ్వడం ద్వారా 1 నుంచి 19 సంవత్సరాల పిల్లల్లో మట్టి ద్వారా వ్యాపించే నులిపురుగుల సంక్రమణను నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం కుందుర్పి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు . పలు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణంలో నెలకొన్న అపరిశు భ్రత గూర్చి విలేకరులు ఆమె దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తరుణ్ సాయి, పాఠశాల సిబ్బంది , తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ సీఐ (ఎస్ హెచ్ ఓ) గా బాధ్యతలు స్వీకరించిన కే. భాస్కర్




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.12) జనసముద్రం న్యూస్ ఉప్పల్:-** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన (సి ఐ) సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే. భాస్కర్ మంగళవారం ఉదయం పదవి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు, పలు రాజకీయ పార్టీల నేతలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అరాచకాలు,అధికార దుర్వినియోగం: ఎన్నికలను తక్షణమే రద్దు చేయాలి

## అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి..



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్12:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల గురించి మాట్లాడుతూ పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను తక్షణమే రద్దు చేయాలి అని పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజాస్వామ్యాన్ని ముంచేసింది. నియంతృత్వ పాలన కంటే ఘోరమైన అరాచకం అనిటీడీపీ,గుంపులు రిగ్గింగ్ చేశారు.గెలవలేమని తెలిసి తప్పుడు పద్ధతులకు పాల్పడింది. కనీసం వైసీపీ ఏజెంట్లను కూడా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించలేదు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డి బూత్‌లలోకి వెళ్లి చట్ట విరుద్ధంగా జోక్యం చేసుకున్నారు.అంతేకాకుండా వైసీపీ కిచెందిన నాయకులు, కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేశారు.రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుతో ప్రజలు ఓటు వేయడానికి కూడా పోలీసులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని వైసీపీ వాళ్లను కాల్చి పారేస్తాము అని పోలీసులే బహిరంగంగా బెదిరించారు.పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ప్రవర్తించారు అని పులివెందులలో గెలవలేమని ముందుగానే గ్రహించిన టీడీపీ, తప్పుడు విధానాల విత్తనం వేసి రిగ్గింగ్ యంత్రాన్ని నడిపింది.

మేము ఓటు వేయాలి అని ప్రజలు పోలీసుల ముందు మానవత్వం కోసం వేడుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితి ప్రభుత్వ 'రెడ్ బుక్ రాజ్యం'ను బహిర్గతం చేసింది. వైసీపీ నాయకులను ఇళ్లకే పరిమితం చేసి హౌస్ అరెస్ట్ చేయగా, ఇతర ప్రాంతాల వ్యక్తులను అనుమతించబోమని చెప్పి, జమ్మలమడుగు మరియు ఇతర ప్రాంతాల నుంచి టీడీపీ గుంపులను రప్పించి రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. అందువలన ఈ ఎన్నిక తక్షణమే రద్దు చేసి మళ్ళీ తిరిగి సామరస్య వాతావరణన్ని కలిగించి

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక నిర్వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు...

## లంబసింగి కొర్రుబైలు లో నాటు సార వద్దు- ఆరోగ్యం ముద్దు అవగాహన సదస్సుఏర్పాటు.

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి




**జనసముద్రం న్యూస్,ఆగస్టు జూలై 12** అవగాహనాకార్యక్రమంలోసంబందించినఅధికారులు సూచనలు సలహాలు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్

మహేష్ కుమార్ గిరిజన ప్రాంతాల అవగాహన సదస్సులలో రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలు ఆరోగ్యవంతులు కావాలని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి దిశలో ప్రజలకు వివిధ రకాలుగా అందించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నవోదయం2 కార్యక్రమం ద్వారా చేపడుతున్నామన్నారు,

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.కూర్మా రావు మాట్లాడుతూ

నాటు సారాలు తయారు చేసిన అమ్మకాలు చేపట్టిన నల్లబెల్లాలు అమ్మోనియాలు వ్యాపారుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు

ప్రజల నుంచి వచ్చిన ఏ ఫిర్యాదు అయినా స్వీకరిస్తామని వారి యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి ఈ ప్రాంతాలలో వివిధ రంగాల వారితో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీలు ద్వారా నాటు సారా గంజాయిఅరిక ట్టేందుకుప్రజలుప్రభుత్వానికిసహకరించాలన్నారు, యువత ఈ ప్రాంతాలలో ఎంతోమంది మత్తుకు బానిసై అనారోగ్య పాలవుతున్నారన్నారు,

అంతా డిజిటల్ టెక్నాలజీ సెల్ఫోన్ ద్వారా చాలా స్పీడ్ గా వైరల్ అవుతుందన్నారు

ప్రజలు ఇచ్చే సమాచారము ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరుగా ఫిర్యాదులు చేసుకోవచ్చన్నారు, సారా కేసులు పట్టుబడితే ఒక సంవత్సరం వరకు జైలు జీవితం అనుభవిస్తూ లక్ష రూపాయలు జరిమాన విధిస్తామని అలాగే ప్రభుత్వం నుండి తీసుకుంటున్న సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తామన్నారు,

అదేవిధంగా వారి యొక్క ఆస్తులు కూడా జప్తు చేసేందుకు ప్రభుత్వము వెనకాడదని అన్నారు.

ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై వెంకటరమణ, డిప్యూటీ తాసిల్దార్, లంబసింగి మెడికల్ ఆఫీసర్, ఎక్సైజ్ ఎస్సై రాంబాబు, లంబసింగి సచివాలయం కార్యదర్శి అప్పలరాజు, సూపర్ సర్పంచ్ రఘునాథ్, మహిళపోలీస్, మహిళలు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగే 18-19 న జరిగే బిసి మహాధర్నాకు ముఖ్యమంత్రి ని ఆహ్వానించిన

### జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ ఇంచార్జ్ యలగాల నుకానమ్మ యాదవ్



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12 ( డోన్ )** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి బిసి. కండువ వేసి మరి ఉద్యమానికి ఢిల్లీలో పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రులను పంపించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నుకానమ్మ యాదవ్ ముఖ్యంగా బిసి కండువ వేసి మరి ఆహ్వానం చేసి నందున సంతోషం ఆనందం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి

కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ బడబాగ్ని వెంకట రమణ రాజు, రాష్ట్ర కన్వీనర్ తిరుమలేష్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నీశెట్టి లక్ష్మణరావు, యువనటౌన్అధ్యక్షులుకుట్టి.నాయకులుపాల్గొన్నారు.

ఈ నెల 18-8-2025 మరియు 19-8-2025 ప్రతిష్టాత్మకంగా చేపట్టే జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ స్థాయి హక్కుల సాధన కోసం ఢిల్లీలో ఏర్పాటు చేసే , మహాధర్నాసెమినార్రెండు రోజుల కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులను ఆహ్వానించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ బిసిలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో ఇంకా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నుముక అని మిమ్మల్ని రాజ్యాధికారానికి దగ్గర చేస్తూ, ఇంకా అర్థికంగా, అభివృద్ధి చేయాలని ఆలోచనలు చేస్తూ ఉంటానని అన్నారు. తప్పకుండ రెండు రోజులు మద్దతు తెలియజేస్తాము అని హామీ ఇచ్చారు. ధన్యవాదాలు తెలిపిన నూకానమ్మ యాదవ్ నాగేశ్వరావు యాదవ్.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం




**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి ఆగస్టు 12 జనసముద్రం న్యూస్** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వే కోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి, అధ్యక్షతన కళాశాల ఆర్ ఆర్ సి మరియు ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో కళాశాల జాతీయ నులిపురుగు నివారణదినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా

ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నులిపురుగుల వలన వచ్చే నష్టాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇంటర్నేషనల్‌యూత్ 2025 యూత్ ఎంపవరెమెంట్ ఆగనిస్ట్ హెచ్ఐవి ఎడ్యుకేట్, రెండు నెలల ప్రేరణ నిరోధించే కార్యక్రమం లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ మరియ ఆర్.ఆర్.సి ఆధ్వర్యంలో ఐ సి టి సి టీం కోడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వారి సహకారంతో విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేశ్, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ శ్రీ జి.దయానందం కళాశాల యన్.ఎస్.ఎస్.కో ఆర్డినేటర్ శ్రీ దాసరి మోషే కళాశాల ఆర్.ఆర్.సి. కో ఆర్డినేటర్ డాక్టర్ ఈ.ప్రేమలత కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడోసారి కుందుర్పి టౌన్ కన్వీనర్ గా రంగనాథ్ ఎన్నిక.

**-హ్యాట్రిక్ సాధించిన టిడిపి టౌన్ కన్వీనర్ .**
**-ఆయనకు టిడిపి కార్యకర్తలు, నాయకులు హర్షం అభినందనలు.**





**కుందుర్పి ఆగస్టు 12 జనసముద్రం న్యూస్** మండలకేంద్రమైన కుందుర్పి టిడిపి టౌన్ కన్వీనర్ గా వరుసగా మూడు సార్లు ఎన్నికై మంగళవారం హ్యాట్రిక్ సాధించారు . ఈ కార్యక్రమంలోనే బోయ, శెల్లూరు రంగనాథ్ మన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబుకుప్రత్యేకంగాకృతజ్ఞతలుతెలియజేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

తాను వరుసగా మూడోసారి కుందుర్పి టిడిపి టౌన్ కన్వీనర్ గా రసగా మూడుసార్లు ఎంపిక కావడం హ్యాట్రిక్ సాధించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై శాసనసభ్యులు నమ్మకం నుంచి కన్వీనర్ పదవిని కట్టబెట్టినందుకు నమ్మకాన్ని వన్ను చేయను అన్నారు. శక్తి వంచన లేకుండా టిడిపి పార్టీ అభిరుద్ధకిఎల్లవేళలాఅందుబాటులోఉండికష్టపడతా ను అని తెలిపారు.. కళ్యాణదుర్గ నియోజకవర్గం ఆ పార్టీఇంచార్జ్‌దేవినేని,ధర్మతేజఅన్నకుమర్యాపూర్వకం గా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం కుందుర్పి టౌన్ కన్వీనర్ ,శేల్లూరు ,రంగనాథ్ ను పూలమాలతో సత్కారించినారు. పార్టీ కార్యకర్తలు నాయకులు అర్చన వ్యక్తం చేసి అభినందించారు. ఆయన భవిష్యత్తు మరి నా పదవులు అధిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి గ్రామ టీడీపీ కుటుంబసభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,ఆగస్టు13.2025

# కీసర మండల ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల బోధనోపకరణాల ప్రదర్శన మేళా విజయవంతం




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.13)**
**జనసముద్రం న్యూస్ కీసర:-**

జిల్లా విద్యాధికారి విజయ కుమారి గారి ఆదేశాల మేరకు ఎంఇఓ జమదగ్ని ఆధ్వర్యంలో మరియు కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు రవీందర్, రవిచంద్ర శేఖర్‌లసహకారంతోమంగళవారం కీసర మండలంలోని చీర్యాల్ ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి వచ్చిన టీ ఎల్ ఎం లను ప్రదర్శించి అవి విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగించాలో వివరిస్తూ వాటి ద్వారా ఏ ఏ బోధన సామర్థ్యం సాధించవచ్చునో ఉపాధ్యాయులు చక్కగా వివరించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏం ఈ ఓ జమదగ్ని మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని భోదనోపకరణలతో బోధించడం అనేది ఒక కళ అని ఆ కళ ఉన్న వారే ఉపాధ్యాయులుగా రాణిస్తారని అన్నారు.మన కీసర మండలంనుండిజిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకువచ్చి మరింత ఉత్సాహంగా పనిచేయాలని కోరారు.
స్థానిక చీర్యాల పాఠశాల విద్యార్థులు భోదనోపకరణాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. మేళా కు జ్యూరీ మెంబర్ గా విజయకుమార స్వామి,టీ ఎల్ ఎం మేళాలో యుపిఎస్ హెచ్ఎం సుధాకర్ రెడ్డి,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు శ్రీనివాస్,సత్తిరెడ్డి,జగన్ మోహన్,భాను రేఖ,ఆర్ పి లు రవీందర్ రెడ్డి,యాదగిరి,అశోక్,సతీష్,జంగయ్య, అనురాధ,అవినాష్,వివిధ పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరామ్మా ఇళ్లను ప్రభుత్వ నిబంధన మేరకే నిర్మాణం చేపట్టాలి:మునిసిపల్ మేనేజర్ వెంకట్.



**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ మేనేజర్ వెంకట్ అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని 1 వార్డులలో నిరుపేద కుటుంబానికి చెందిన భారతం దేవమ్మ ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్స్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్స్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఎ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, శేఖర్ నరేష్ వార్డు కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ షాకీర్ బొద్దుల శివ కుమార్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో మరో దొంగతనం




**జగిత్యాల నియోజకవర్గం జనసముద్రం ఆగస్టు 12**

జగిత్యాల నియోజకవర్గం రాయికల్ పట్టణ కేంద్రమైన రెండో వార్డు అశోక్ నగర్ విది లొ పిప్పరి పురుషోత్తం ఇంట్లోదొంగతనము జరిగింది పక్కింటి వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు ఇంటి యజమాని పిప్పరి పురుషోత్తం పెళ్లి నిమిత్తమై హైదరాబాద్కు వెళ్ళాడు ఇంటికి తాళం ఉండడంతో ఎవరూ లేరని గమనించి దుండగులు ఈ దొంగతనానికి పాల్పడినట్టు పోలీసులు అనుమనీస్తున్నారు

# నాలుగు బంగారు పతకాలు సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు.& గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 12 బ్యూరో చీఫ్.**

కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుంచి 7 వరకు జరిగిన జాతీయస్థాయి మాస్టర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అభినందిం చారు.
ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 73 సంవత్సరాల వయస్సు మాత్రమే కాకుండా బైపాస్ సర్జరీ అయినప్పటికీ లెక్కచేయకుండా సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మరియు ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ల కఠోర శిక్షణలో ఆరు నెలల అనతి కాలంలోనే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నాలుగు బంగారు పతకాలు సాధించి అక్టోబర్ నెలలో సౌత్ ఆఫ్రికా లో జరిగే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించడం జరిగింది. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా చరిత్రలో ఒక బైపాస్ సర్జరీ జరిగిన వ్యక్తి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాలు సాధించిన దాఖలాలు లేవు. ఇది ఒక మెడికల్ మిరాకిల్ అని ఈ సందర్భంగా తెలియజేసి ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ తానని ఎమ్మెల్యే వెంకట్రావు తెలియజేశారు.
నాలుగు బంగారు పతకాలు సాధించిన డివి శంకర్రావును గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పులి సంచరిస్తుంది సమీప గ్రామ ప్రజలు పశువుల కాపర్లు అడవిలోకి వెళ్ళవద్దని హెచ్చరించినఅటవీ శాఖ అధికారులు

**జనసంద్రం న్యూస్ కొత్తగూడ ఆగస్టు 12 :**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని రాంపూర్ మరియు రంభగూడెం సమీప అటవీ ప్రాంతంలోపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు తెలియజేసినారు
కావునగ్రామపంచాయతీలోనిప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పశువుల కాపరులు ఆవులు మేకలు, గొర్రెలు మేపడానికి అడవిలోకి వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు

# తగ్గని యూరియా గోసలు

## చిగురుమామిడి సొసైటీ ముందు వర్షంలోనూ గొడుగులతో క్యూ కట్టిన రైతన్నలు

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఆగస్టు 12.**

రైతులను రోడ్ ఎక్కిస్తున్న కాంగ్రెస్ సర్కార్..
రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచని దీనస్థితి..
యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్న పత్తాలేని ప్రతిపక్షాలు,అధికార పక్షం నాయకులు...
పంటలకుయూరియా లేదని మానసికంగా కృంగిపోతున్న రైతన్నలు..
రైతులఇబ్బందులుకేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్న రైతన్నలు



# ఆదివాసులపై 35 మందిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి**
**జన్నారం మండలం ఆగస్టు 12 :**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని తోటి సంఘం తుడుం దెబ్బ ఆధ్వర్యంలో గత ఐదు రోజుల క్రితం కవ్వాల గ్రామపంచాయతీ పరిధిలోని పాలగోరీల వద్ద ఆదివాసి గోండు బిడ్డల వారి తాతల నుండి వచ్చే పోడు భూములలో 25 నుండి 30 సంవత్సరాల క్రితం పక్కాగా ఇల్లు కట్టుకొని నివసిస్తున్న తరుణంలో అటవీ శాఖ అధికారులు వారిని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ వారి యొక్క గుడిసెలను జెసిబిల సహాయంతో కూలగొట్టడమే కాకుండా వారిపైనే అక్రమంగా 35 మందిపై కేసులు పెట్టి వారి వద్ద ఉన్న ఆరు లక్షల 55 వేల రూపాయలను కాకుండా వారి కాలనీలో ఉన్న సోలార్ లైటింగ్ ను మరియు వారి యొక్క మేకలను ఆవులను కోళ్లను సైతం ఎత్తుకెళ్లారు అప్పటినుండి వారికి ఇల్లు కూలిపోయి బాధలో వర్షాలు కురవడంతో దోమల్లో నానా రకాలుగా రోగాల బారిన తీవ్ర ఇబ్బందులు పడుతున్న , అధికారులుమాత్రంచీమకుట్టినట్టుగావ్యవహరిస్తున్నారని మంగళవారం రోజున తోటి సంఘం మరియు తుడుం దెబ్బ ఆధ్వర్యంలో వెల్లడించారు తోటి సంఘంరాష్ట్రకార్యదర్శి పెంద్రం రాజేష్ మాట్లాడుతూ దేవుని గూడ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు పల్లె గడ్డగూడెంలో అక్రమంగా ఒక కుటుంబానికి 25 నుంచి 30 ఎకరాల భూమి ఆక్రమించుకొని ఉన్నప్పటికీ వారిపై ఎలాంటి కేసులు పెట్టకుండా అటవీ శాఖ అధికారులు గాడ నిద్రపోతున్నారూ అని వివరించారు అదేవిధంగా అమాయకులైన గిరిజన బిడ్డలైన గోండులపై ఆక్రమ కేసులు పెట్టడమే కాకుండా బెదిరిస్తున్నారని ఆడవారిని సైతం చిత్రహింసలకు గురి చేస్తున్నారని వారు చెప్పారు గడ్డగూడెం లో ఉన్న సమస్యపై ఎందుకు అటవీశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారిపై కూడా అటవీశాఖ చట్టం ప్రకారం కేసులు పెట్టకుండా కొంతమంది అధికారులతో కుమ్మక్కై వారుచూసిచూడనట్టుగావ్యవహరిస్తున్నారని అన్నారు. అమాయకులను చూసి బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని గిరిజనులపై పెట్టిన 35మంది పైన పెట్టిన కేసులను వెంటనే అటవీశాఖ మరియు రెవెన్యూ అధికారులు పాలగోరిల వద్ద ఉన్న భూమిని సర్వే చేయించి ఆదివాసులకు అందించాలని వారు కోరారు ఇప్పటికైనా పై అధికారులు దీనిపై స్పందించాలని లేనియెడలదీక్షలుచేస్తామనిఆయనఒక కార్యక్రమంలో చెప్పారు తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షులు మెస్రం రాజకుమార్ నాయకపోడు సంఘం నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ ఫోన్ పోతే పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయండి జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

**(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**




జగిత్యాల జిల్లాలో మొబైల్ ఫోన్ పోయినచోరికి గురైనాసిఇఐర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలీ అని జగిత్యాల్ స్ పి అశోక్ తెలిపారు
జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 27 లక్షల విలువగల 144 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు
సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఇ ఐ ర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు.
జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 27 లక్షల విలువగల 144 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు
సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగాస్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1268 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెల్ ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో నోడల్ అధికారుల ను ఏర్పాటుచేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.
సి ఇ ఐ ర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సి ఇ ఐ ర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ మ్ఐఇనంబర్‌వివరాలనుతెలపాలి అని స్ పి అన్నారు

# తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ.

**- గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ముదిరాజులను గ్రూప్-డి నుండి గ్రూపు-ఏ కు మార్చడం.**
**- సమాజ శ్రేయస్సు తన శ్రేయస్సుగా భావించిన మహానుభావుడు పండుగల సాయన్న ముదిరాజ్.**
**- పీహెచ్డీ మెరిట్ విద్యార్థులకు మెమెంటోలు అందజేసిన ముదిరాజు జాతిరత్నం కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజ్.**




**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**

తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ఆవిర్భావ సభ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముదిరాజు జాతిరత్నం ఎంపీ కాంటెస్టెడ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో33జిల్లాల ఇన్చార్జిలు 119 నియోజకవర్గ కాంసెన్సీ ఇన్చార్జిలు 33 జిల్లాల మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు బహిరంగ సభ తో పాటు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పిహెచ్డి పూర్వ విద్యార్థులకు మెరిట్ సాధించిన విద్యార్థులను సన్మానించి వారికి షీల్డ్ మెమొంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుంచి టీఎంపీఎస్ తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి ముఖ్య ఉద్దేశం గత 40 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ముదిరాజుల డి గ్రూప్ నుండి ఏ గ్రూపు చేర్చడం ఆర్థిక సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు పెద్దపీట వేయాలని గౌరవ ముఖ్యమంత్రి సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకుని వెళ్తానని నీలం మధు ముదిరాజు అన్నారు. త్వరలో బీసీలతో చర్చించి అన్ని కులాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులకు, సుమారు 119 నియోజకవర్గాలలో 25 నియోజకవర్గాలలో గెలిచే సత్తా ఉంది. జనాభా దామాషా ప్రకారం బీసీ బిడ్డలమైన ముదిరాజులకు ప్రస్తుత డిమాండు స్థానిక సంస్థలలో ఎంపిటిసి జడ్పిటిసి మరియు ఎమ్మెల్సీలు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని అన్నారు. నేటి యువతరానికి ఒక స్ఫూర్తి ఆనాటి పండుగ సాయన్న బడుగు బలహీన వర్గాలకు నాయకుడు ఈనాటి యువతరానికి మార్గదర్శి దిక్సూచి యువ నాయకుడు సమాజం శ్రేయస్సు తన శ్రేయస్సుగా అన్ని కులాలకు అండగా నిలుస్తున్న నాయకుడు ముదిరాజుల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని నీలమ్ మధు ముదిరాజ్ అని అన్నారు
కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా మంగ అశోక్ ముదిరాజ్ జాయింట్ సెక్రెటరీ గడ్డమీద రమేష్ ముదిరాజ్, తెలంగాణ పోరాట సమితి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జూపల్లి అనసూయమ్మ, కోశాధికారి కొంద యాదయ్య, తెలంగాణ పోరాట సమితి కార్యవర్గం, మానపాటి ప్రదీప్ కుమార్ కోడి చర్ల యాదయ్య కూతల వేణుగోపాల్ ,డాక్టర్ మారిపల్లి నరసింహ ముదిరాజ్ డాక్టర్ శివకుమార్ ముదిరాజ్,, మంగ వెంకటేష్, రాయికల్ నర్సింలు ముదిరాజ్, భరత్ శ్రీశైలం మరియు రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారుడు మారబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కాసా బోయిన శేఖర్ ముదిరాజ్ రంజిత్ ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ హైకోర్టు న్యాయ వాది ఆంజనేయులు ముదిరాజ్, ఇక తెలంగాణ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాద్నగర్లో, ఎన్ ఎమ్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల నాయకుడు పండుగ సాయన్న ప్రతి ఒక్కరికి ఆదర్శం ముదిరాజులు. ఏ కార్యక్రమం చేసిన పండుగ సాయన్న స్ఫూర్తి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి పండుగ సాయన్న మొదట పూలమాలతో నమస్కరించి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జండా ఎగరవేశారు. రాబోవు యువతరానికి తొలి అడుగుగా మారాలని, మన హక్కులను మనం సాధించుకోవాలని అన్నారు.

# నూతన చేరికలతో మరింత బలోపేతం



**జనసముద్రం న్యూస్ ,రామకృష్ణపూర్ జూలై 12**

రామకృష్ణాపూర్ సీ హెచ్ పి లో మంగళవారం జరిగిన కార్యక్రమం లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిట్ సెక్రటరీ అయిందాల శ్రీనివాస్,ఆధ్వర్యంలో గుజ్జ సతీష్,సీ హెచ్ రుక్మయ్య, సత్యనారాయణ లకు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి మేప్పు కోసం లాభాలు ఇంకా ప్రకటించకుండా ఆలస్యం చేస్తున్నారో యాజమాన్య చెప్పాలని డిమాండ్ చేశారు.గతంలో ఆడిట్ పూర్తి కాగానే బోర్డు సమావేశం జరిగిన తర్వాత యాజమాన్యం కార్మికులకు లాభనష్టాలను చెప్పేవారని ఈసారి అలా కాకుండా ఆలస్యం చేస్తుంటే గుర్తింపు సంఘం యాజమాన్యాన్ని ప్రశ్నించడం ఆపడం సరైనది కాదని వెంటనే లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.కాల పరిమితులని మాటలు చెబుతూ గెలిచిన సంఘం కాలం గడుపుతున్నారని తప్ప కమిటీలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారో మాత్రం చెప్పడానికి వెనకడుగు వేస్తున్నారని ఎద్దేవా చేశారు.కార్మికుల చిరకాల కోరిక సొంత ఇంటి కల నెరవేరకుండానే పలువురు కార్మికులు రిటైర్డ్ అవుతున్నారని, సొంతింటి కల నెరవేర్చడం వలన యాజమాన్యంకు అనేక విధాలుగా లాభాలు జరిగే అవకాశం ఉన్నదన్నారు. యాజమాన్యం గెలిచిన సంఘాల మాట వినకపోతే అన్ని యూనియన్లను కలుపుకొని పిలుపునివ్వాలని అన్నారు.గెలిచిన సంఘం మేం మాట్లాడమని కాలం గడుపుతుంటే, ప్రతినిత్య సంఘం పలు అంశాలపై ప్రభుత్వానికి, యాజమాన్యానికి వినతి పత్రాలు ఇస్తూనే పోతున్నారని అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదని, దీనివల్ల కార్మికులు నష్టపోతున్నారని అన్నారు.కార్మికుల పక్షాన కొట్లాడే ఎర్రజెండా యూనియన్‌గా కార్మిక సమస్యలన్నింటిని తొందరగా పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వెంకటస్వామి, అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండఐలయ్య,అలవాలసంజీవ్,జోరుకవెంకటేష్, సంకేవెంకటేష్,లింగాలరమేష్,బద్రిఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

- మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.
- ఉపాధ్యాయులు సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలి
- మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.





( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.
ఉపాధ్యాయులు సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలి
మహాత్మ జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ గర్ల్స్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
కిచెన్ స్టోర్ రూమ్ లలో తిరిగి, స్వయంగా గరిటతో వంటకాలను కలిపి వాటి నాణ్యతను, ల్యాబ్, లైబ్రరీ, ఆట స్థలమును పరిశీలించారు.
విద్యార్థులతో హాస్టల్ వసతులు నాణ్యమైన భోజనం పెడుతున్నారా? అనిCవిద్యార్థులను సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు
అనంతరంవిద్యాలయంలోని 9,10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిజిక్స్, మ్యాథ్స్ ఎకనామిక్స్, ఇంగ్లీష్ పాఠాలనుబోధించిపలుప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు.
కొందరు టీచర్లు విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించలేకపోవడం గమనించి, వారికి సూచనలు చేసి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. క్లాస్ రూమ్ కి వెళ్లే ఉపాధ్యాయులు ముందుగా సంబంధిత సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించాలని ఆదేశించారు. దీంతో విద్యార్థులకు సబ్జెక్ట్ పై పూర్తి స్థాయిలో పట్టు వస్తుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు.
పాఠశాలకు అవసరమైన 30 బెంచీలను ఇతర విద్యాలయాలనుండితెప్పించవలసిందిగా, ప్రతినిత్యం జిల్లా విద్యాధికారి తనిఖీలు నిర్వహించవలసిందిగా డి.ఈ.ఓ ని ఆదేశించారు.
కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# పాలగోరి గ్రామాన్ని ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు పోలీస్ అధికారులపై సుమోటో కేసు నమోదు చేయాలి

జనసముద్రం ప్రతినిధి జన్నారం మండలం,ఆగస్టు 12 :

మంచిర్యాల జిల్లా జన్నారం మండల పరిధిలోని కవల గ్రామంలోనీ పాలగోరీల వద్ద ఆదివాసీల గుడిసెలు ధ్వంసం చేసినందున ఈరోజు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్
కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం లో ఉన్న అమాయక ఆదివాసి ప్రజలకు సర్వే నెంబరు హక్కు పత్రం ఉన్నప్పటికీ ఆ గూడెం
ప్రజలపై దాడులు చేసి ఆ గూడాన్ని ఖాళీ చేయించిన ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులపై సుమోటో కేస్ నమోదు చేయాలి అని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు

**మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ**

ఆగస్టు 9న అమాయక ఆదివాసి ప్రజలపై విరుచుకుపడివారి గుడిసెలను బుల్డోజర్లతో ధ్వంసం



చేసివారివద్దనున్నఆరు లక్షల 55 వేల రూపాయలని తస్కరించి, మరియు 70 వేల విలువచేసే సోలార్ లైట్లను ఎత్తుకొని వెళ్లారు అలాగే వారి వద్దనున్న కోళ్లను మేకలను పశువులను ఎత్తుకెళ్లారు
ఇది ఫారెస్ట్ అధికారులు మరియు పోలీస్ అధికారులు కలిసి చేసిన పన్నాగం ఒకవైపు ప్రభుత్వాలు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినం అని ప్రకటించుకుని మరోవైపున అదే ఆదివాసీలను నీడ లేకుండా చేయడం సరైన పద్ధతి కాదు
అక్షరాస్యత లేనీ లోకజ్ఞానం తెలియని అమాయక ఆదివాసి ప్రజలను రోడ్డున పడి వేయడం సరైన పద్ధతి కాదు కాబట్టి వారి వద్ద నుండి తీసుకున్నటువంటి డబ్బులను, సెల్ఫోన్ లను వారికి తిరిగి ఇప్పించి వారి ఇళ్లను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులపై కోర్టు సుమోటో నమోదు చేసి వారిని విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు ఒకవేళ 35 మంది అమాయక గిరిజనులపైపెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని వారు ఆదివాసుల వద్ద నిర్వహించిన సభలో వారు వివరించారు

# నందమూరి తారక రామారావు గారి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న తాటి







జనసముద్రం న్యూస్ ఆగస్టు 12
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

దమ్మపేట మండలం నాచారం గ్రామంలో నందమూరి తారక రామారావు గారి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు.
ఈసందర్భంగా తాటి మాట్లాడుతూ తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ స్వర్గీయ ఎన్టీఆర్ అని గిరిజన బడుగు బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళ కట్టించిన గొప్పతనం ఎన్టీఆర్ కే దక్కింది అన్నారు.
కేవలం 20 శాతం మంది మాత్రమే బియ్యం తినే ఆ రోజుల్లో రెండు రూపా
యలకే కిలో బియ్యం పథకం అమలు చేసిన సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్ అని తాటి కొనియాడారు.
మహిళలకు ఆస్తి హక్కు, వెనుకబడిన కులాల వారికిరిజర్వేషన్లు,దేవునిపట్ల భక్తి ఉంది. బుద్ధునిపట్ల అపార గౌరవమున్నది. ఎన్టీఆర్ గిరిజన బడుగు బలహీన వర్గాల వారికి ఆశాకిరణంలాగ కనిపించారు అన్నారు..
విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నందమూరి రామకృష్ణ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లను శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి వారి మెమొంటోను వారికి అందజేశారు.
ఈకార్యక్రమంలోదెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , కనగాల సాంబశివరావు , కట్రం స్వామి , తెల్ల చెన్నయ్య, ఆలపాటి ప్రసాద్ ,రామారావు , కట్టం ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# గంగాదరలో ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ

జనసముద్రం న్యూస్ ఆగస్టు12
కరీంనగర్ జిల్లా గంగాధర

గంగాధర మండల కేంద్రంలోని పొన్నగుట్ట పై ఉన్న ఎల్లమ్మ తల్లికి కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పులాగ గ్రామదేవతకు గంగాధర గ్రామస్తులు ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో కులాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసి బోనాల పండుగ ప్రత్యేక ఉత్సవం లా ఘనంగా చేయడం ఆనవాయితీగా వస్తుంది, మంగళవారం ఉదయం నుంచే భక్తులు ఎల్లమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.
మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై



బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా, డప్పుల సవ్వడి, కీర్తనల నడుమ గుట్టపైకి ఎక్కి అమ్మవారికి పట్నాలు వేసి బోనాలు నైవేద్యం సమర్పించారు, మొక్కుబడి ఉన్నవారు పసుపు కుంకుమలతో చీర సారెలతో వెండి కండ్లు,ముక్కుపుడక పెట్టి



అమ్మవారిని అలంకరించి మొక్కుబడులు చెల్లించుకున్నారు పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఈ బోనాల పండుగలో పాల్గొనడం వలన గంగాధర గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది.

# పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో ప్రమాదం

## మృతి చెందిన సదానందం మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా
(ఆగస్టు.12 )జనసముద్రం న్యూస్

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో ఇవాళ మరోప్రమాదం చోటు చేసుకొని సదానందం అనే కార్మికుడు మృతి చెందడం జరిగింది.ఈ ప్రమాదం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సదానందం మృతదేహాన్ని చూసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీలో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరగడం



బాధాకరమని,ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యం జాగ్రత్తలు పాటించాలని సూచించారు.కంపెనీలో మిషినరిని పర్యవేక్షించి కొత్త టెక్నాలజీ మిషినరీ ఇంప్లిమెంట్ చేయాలని తెలిపారు.మృతి చెందిన



కుటుంబానికి కంపెనీ యజమాన్యం ఆదుకోవాలని అన్నారు.ఈ ప్రమాదం పట్ల ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

జనసముద్రం న్యూస్ ఆగస్టు 12,
చిన్న శంకరంపేట మండలం, మెదక్ జిల్లా

మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన దిడ్డికాడి బాలరాజు అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.
ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు అయింది. మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంభుని రాజకుమార్ గౌడ్ బాలరాజు కు రూ. 22000ముఖ్యమంత్రిసహాయనిది చెక్కును అందించారు.
ఈ కార్యక్రమంలో షేక్ అక్బర్, గజం శేఖర్, సూఫీ, రానా



బోయిన నరేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి

జనసముద్రం న్యూస్ ఆగస్టు 12 ,
చిన్న శంకరంపేట మండలం, మెదక్ జిల్లా

అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిన్నశంకరంపేట మండలం బంటుకుంట లో చోటు చేసుకుంది. చిన్న శంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం తండాకు చెందిన బానోత్ సుభాష్ (30) అప్పుల బాధతో ఆగస్ట్ 1 తేదీ నాడు పురుగుల మందు తాగాగా గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.
చికిత్స పొందుతూ మంగళవారం బానోత్ సుభాష్ మృతి చెందాడు. మృతునికి ముగ్గురు సంతానం ఉన్నారని, మృతుని తల్లి బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ తెలిపారు.

# బి ఆర్ ఎస్ హమ్ లో ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు.

( జనసముద్రంన్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

మాది పేదల ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం
రూ 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వాలె
అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలాంటివి
మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్
మాది పేదల ప్రభుత్వమని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు
అభివృద్ధి,సంక్షేమంతమప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు
శుక్రవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో మెదక్ నియోజకవర్గం లోని 223మంది లబ్ధిదారులకు రూ63లక్షలవిలువగలసిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు.
సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు.



పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు
తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు.

# ఎ పి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైనబుచ్చి రాంప్రసాద్.ను అభినందించిన గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం.



జనసముద్రం న్యూస్ ఆగస్టు 12 బ్యూరో చీఫ్

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన బుచ్చి. రాంప్రసాద్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ తెలిపారు.
బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా బ్రాహ్మణ సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, పురోహితులకు, తక్కువ ఆదాయం వస్తున్న అర్చకులకు, వంట బ్రాహ్మణులకు, ప్రైవేట్ స్కూల్స్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఆఫీస్ సిబ్బంది మొదలగు వారికి బ్రాహ్మణకార్పొరేషన్ నుండి సహాయం అందే విధంగా కృషి చేయాలని చైర్మన్ బుచ్చిరాం ప్రసాద్ గారికి విజ్ఞప్తి చేశారు.

# జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో సింగరేణి డైరెక్టర్ పర్యటన,





జనసముద్రం న్యూస్,ఆగస్టు 12:
మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో మంగళవారం రోజున సింగరేణి డైరెక్టర్ (ఈ & ఏం) డి. సత్యనారాయణ రావు పర్యటించారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులతో ప్రాణహిత గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ సింగరేణి సంస్థ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 800 మెగావట్ల నూతన ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు, సింగరేణి యాజమాన్యం నిర్ణీత సమయంలో ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని ముందుకు వెళుతుందనిదానికి తగ్గట్టుగా అధికారులు పనిచేయాలని, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను క్షేత్రస్థాయిలో సందర్శించి ఓ &ఎం, అధికారులతో ప్లాంటు పనితీరు ఉత్పత్తి, ఉత్పాదకత గురించి అడిగి తెలుసుకున్నారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను ఎటువంటి ఆటంకం లేకుండా నడుపుతూ మంచి పిఎల్ఎఫ్ సాధించాలని,మిథనాల్ ప్లాంట్ నిర్మాణ పనులను పర్యవేక్షించి పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని, పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రతి విభాగం యొక్క పనితీరు అడిగి తెలుసుకున్నారు, సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాలకు కేటాయిస్తున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకుని పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వచ్చే ఏడాది నుండి జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ పరిసరాలలో సీబీఎస్సీ స్కూలు ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేయాలని, పనులు వేగంగా జరిగేలా అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వడం, తద్వారా ప్లాంట్ అభివృద్ధి కొరకు, సింగరేణి సంస్థ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. చెన్నకేశవులు. చిరంజీవి, జనరల్ మేనేజర్ కే. శ్రీనివాసులు, విశ్వనాథరాజు, (పి పి డి), ఎం. నరసింహారావు (ఏజీఎం) ఫైనాన్స్, మురళీధర్ (ఏజీఎం) ఈ & ఎం, మదన్మోహన్, ఏజీఎం (సోలార్), శ్రీనివాస్, అధికారుల సంఘం బ్రాంచ్ ప్రెసిడెంట్ సముద్రాల శ్రీనివాస్, డీజీఎం (సివిల్) ఖాన్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram